
నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
ఆదివారం 23, జూలై 2023 | 16 పేజీలు



# అర్హులు ఓటు హక్కు లేకుండా ఉండొద్దు

-ఓటరు జాబితా రూపకల్పనలో బూత్ ఆఫీసర్ల పాత్ర కీలకం

-కలెక్టర్ పమేలా సత్పతి



2లో...



# ఏళ్ల తరబడి.. వెట్టి చాకిరి

## స్వీపర్ల సమస్యలు పట్టని ప్రభుత్వం

ప్రభాతవార్త, సూర్యాపేట

ఏళ్ల తరబడి వెట్టి చాకిరీలో మగ్గుతున్నారు. చాలీచాలని వేతనాలతో దర్భరమైన జీవితాన్ని గడుపుతున్నారు. సమాన పనికి సమాన వేతనం చెల్లించని పరిస్థితి నెలకొంది. ఏడేళ్లుగా మంజూరుకు నోచని పాత బకాయిలు. పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలకను గుణంగా పెరగని వేతనాలు. భారంగా పరిణమించిన కుటుంబ పోషణ, వేతనాలు పెరుగుతాయని, సర్వీస్ క్రమబద్ధీకరిస్తారనే ఆశ ఎంత చేసినా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఎదుగు బొదుగు లేని జీవి తాలు. వయస్సు మీద పడుతుంది. రిటైర్మెంట్ సమయం దగ్గరకు వచ్చినప్పటికీ క్రమబద్ధీకరణకు నోచని సర్వీస్. దశల వారీగా ఆందోళనలు చేపట్టినప్పటికీ స్పందించని ప్రభుత్వం. ఏది ఏమైనప్పటికీ మరోసారి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు పాఠశాలల్లో పని చేసే స్వీపర్లు ఆందోళనకు సిద్ధమయ్యారు.



2 లో..

- 23వ రోజుకు చేరిన నిరాహార దీక్ష
- బేషరతుగా సర్వీస్ క్రమబద్ధీకరణకు డిమాండ్
- పాత బకాయిలు చెల్లించాలి
- దీక్షకు రాజకీయ పక్షాల సంఘీభావం



2లో...

# ఉపాధ్యాయుల హేతుబద్ధీకరణ కసరత్తు ప్రారంభం

## విద్యార్థుల సంఖ్య ఆధారంగా పోస్టులు

## 10కంటే తక్కువగా విద్యార్థుల ఉన్న బడులు మూసివేత

ప్రభాతవార్త-నల్లగొండ : కొన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉండి ఉపాధ్యాయుల సంఖ్య ఎక్కువగా ఉండటం, మరికొన్ని చోట్ల విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉండి ఉపాధ్యాయులు లేకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వం హేతు బద్ధీకరణ(రేషనలైజేషన్)కు కసరత్తు ప్రారంభించింది. జిల్లాస్థాయి యూనిట్‌గా ఉపాధ్యాయుల సర్ధుబాటు చేయనుంది. 2022-23 యూడైస్ గణాంకాలే ప్రామాణికం కానున్నాయి. ఈప్రక్రియతో పోస్టులు తగ్గడం, ప్రాథమిక పాఠశాలలు నష్టపోయే ప్రమాదం ఉంది. పది మంది విద్యార్థుల కంటే తక్కువగా ఉన్న బడులు మూతపడనున్నాయి.

### 10కంటే తక్కువ విద్యార్థులుండే బడులు మూతపడే ప్రమాదం..

జిల్లా యూనిట్‌గా హేతుబద్ధీకరణ జరగనున్న నేపథ్యంలో ప్రాథమిక పాఠశాలలను నష్టం జరిగే అవకాశం ఎక్కువ. విద్యార్థుల సంఖ్య 10కంటే తక్కువగా ఉన్న బడులు మూతపడనున్నాయి. 2021 ఆగస్టులో ఇచ్చిన హేతబద్ధీకరణ మార్గదర్శకాల ప్రకారం 1-19మంది విద్యార్థులుంటే ఒక టీచర్ని మాత్రమే నియమిస్తారు. తర్వాత ప్రతి 30మందికి ఒకరికి కేటాయిస్తారు. ఏకోపాధ్యాయ పాఠశాలల్లో ఒకే ఉపాధ్యాయుడు అన్ని తరగతులకు సంబంధించి 18 సబ్జెక్టులను బోధించడం అసాధ్యం. 150మంది విద్యార్థులకు ఒక ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయుడు ఉంటారు. హేతుబద్ధీకరణ ప్రక్రియతో భవిష్యత్తులో పిఎస్‌హెచ్‌ఎం పోస్టుల

# పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న అనధికార వెంచర్లు

-నిబంధనలకు గండి కొడుతున్న అధికారులు

-జోరుగా సాగుతున్న క్రయ విక్రయాలు

-ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి

-పట్టించుకోని జిల్లా అధికార యంత్రాంగం



2లో...

గుండాల, ప్రభాతవార్త :

పుట్టగొడుగుల్లా అనధికార వెంచర్లు రోజురోజుకు గుండాల మండలంలో పుట్టుకొస్తున్నాయి. నిబంధణలను గాలికి వదిలేస్తూ అధికారులతో కుమ్మక్కై ప్రభుత్వ ఆదాయానికి కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు భారీగా గండి కొడుతున్నారని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ప్రధానంగా గుండాల మండలం అనంతారం, వెల్మజాల, మరిపడిగ, గుండాల తదితర గ్రామాల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారులు



2లో...

# మంత్రి జగదీష్‌రెడ్డికి, నాకు ఎటువంటి బేదాభిప్రాయాలు లేవు

- మీడియాతో గుత్తా సుఖేందర్‌రెడ్డి చిట్‌చాట్

# ఈవీఎం ప్రదర్శన కేంద్రాన్ని ప్రారంభించిన కలెక్టర్



2లో...

భువనగిరి ప్రభాతవార్త:

ఇవిఎం ప్రదర్శన కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ప్రారంభించారు. శనివారం జిల్లా కలెక్టరు కార్యాలయంలో ఈవిఎం, ఏవిప్యాట్ యంత్రాల ద్వారా ఓటు హక్కు వినియోగంపై

# ఏళ్ల తరబడి వెట్టి చాకిరి

జూన్ 30న ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని స్వీపర్లు ఆయా జిల్లా కేంద్రాల్లో నిరహార దీక్ష చేపట్టారు. సమస్యలు పరిష్కరించాలని చేపట్టిన దీక్ష శనివారం 23వ రోజుకు చేరింది. పలు రాజకీయ పక్షాల నాయకులు వారి సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ దీక్షకు సంఘీభావం తెలిపారు. 23 రోజులుగా సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం శోచనీయమంటున్నారు. రూ. 1623, రూ. 4 వేలు వేతనం ఇస్తున్న వారందరికీ కనీస వేతనం రూ. 27 వేలు చెల్లించాలని పాఠశాలల్లో పనిచేస్తున్న స్వీపర్లు డిమాండ్ చేస్తున్నారు. రూ. 1623 వేతనం పొందుతున్న వారికి 17 అక్టోబర్, 2016 నుండి నేటి వరకు పాత బకాయిలు రూ. 2,33,112 చెల్లించాల్సి ఉందన్నారు. ఏడేళ్లుగా అధికారులకు, ప్రభుత్వానికి విన్నవిస్తున్నప్పటికీ పాత బకాయిలు అందని పరిస్థితి నెలకొందని స్వీపర్లు వాపోతున్నారు. ఫుల్ టైం స్వీపర్లుగా గుర్తించడంలో ప్రభుత్వం పట్టనట్లుగా వ్యవహరిస్తుందని ఆవేదన చెందుతున్నారు. 61 సంవత్సరాలు నిండిన వారికి జీవో నెంబర్ 45 ప్రకారం రూ. 15 లక్షలు రిటైరె మ్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలి. నెలకు రూ. 10,500 పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. స్వీపర్ల సర్వీస్‌ను బేషరతుగా క్రమబద్ధీకరించి సమాన పనికి సమాన వేతనం ఇచ్చి కోర్టు తీర్పును అమలు చేయాలని తెలంగాణ పాఠశాలల స్వీపర్ల సంఘం నాయకులు డిమాండ్ చేస్తున్నారు. కోర్టు కూడా సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని తీర్పు ఇచ్చినప్పటికీ పాలకులు అమలు పర్చకపోవడం సరైంది కాదంటున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో 2021, సెప్టెంబర్‌లో స్కావెంజర్లను తొలగించారు. వారి చేసే పనులు కూడా ప్రస్తుతం స్వీపర్లే నిర్వహిస్తున్నారు. పనిభారం అధికమైనప్పటికీ వేతనాలు పెంచకపోవడం, సర్వీస్ క్రమబద్ధీకరించకపోవడం వారిని తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురి చేస్తుంది. సర్వీస్‌లో ఉండి మృతి చెందిన స్వీపర్ల కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పించకపోవడాన్ని సంఘం నాయకులు తీవ్ర మనస్తాపానికి గురవుతున్నారు. ఈ విషయంలో ప్రభుత ్వం, అధికారులు మానవతా దృక్పథంతో ఆలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పాఠశాలల్లో తాము చేస్తున్న సేవలను గుర్తించాలని కోరుతున్నారు. ఏళ్ల తరబడి విధులను నిర్వహిస్తున్న నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత అయినా ఉద్యోగాలు పర్మినెంట్ అవుతాయని ఆశించిన స్వీపర్లకు నిరాశే ఎదురైంది. ఆందోళనలు, దీక్షలు చేయాల్సిన పరిస్థితి వస్తుందని అనుకోలేదంటున్నారు. పలు రాజకీయ పక్షాల నాయకులు వారు చేపట్టిన నిరహార దీక్షలకు సంఘీభావం తెలుపుతూ సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వానికి విన్నవిస్తున్నారు. ఈ క్రమంలో శనివారం సూర్యాపేటలో నిరహార దీక్ష చేస్తున్న స్వీపర్లకు తెలంగాణ జనసమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, నియోజకవర్గ ఇంచార్జి ధర్మార్జున్ సంఘీభావం తెలిపారు. కొంత సేపు వారితో కలిసి దీక్షలో పాల్గొన్నారు. ధనిక రాష్ట్రమని గొప్పలు చెప్పుకుంటున్న పాలకులు స్వీపర్ల వేతనాలు పెంచక పోవడం సిగ్గుచేటని విమర్శించారు. ఉన్నత న్యాయ స్థానాల తీర్పులను గౌరవించకపోవడం, సమాన పనికి సమాన వేతనం ఇవ్వకపోవడం, స్వీపర్లతో వెట్టిచాకిరీ చేయించుకోవడాన్ని ధర్మార్జున్ తీవ్రంగా విమర్శించారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వకుండా రిటైర్మెంట్ పేరుతో తొలగిస్తున్నారన్నారు. పదవీ విరమణ పొందిన స్వీపర్లకు పెన్షన్ తప్పనిసరిగా ఇవ్వాలన్నారు. వారి సమస్యలు పరిష్కారానికి చేపట్టిన దీక్షకు తెలంగాణ జనసమితి సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. ప్రభుత్వం స్పందించాలని డిమాండ్ చేశారు.

# మంత్రి జగదీష్‌రెడ్డికి, నాకు ఎటువంటి బేదాభిప్రాయాలు లేవు

**నల్లగొండటౌన్ జూలై 22 ప్రభాతవార్త**

నల్లగొండ జిల్లా మంత్రి జగదీష్‌రెడ్డికి, నాకు ఎటువంటి బేధాభిప్రాయాలు లేవని జిల్లా అధికారిక వ్యవహారాల్లో నేను ఎన్నడు జోక్య ం చేసుకోను అని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి తెలిపారు. శనివారం జిల్లా కేంద్రం లోని తన క్యాంపు కార్యాలయంలో మీడియాతో చిట్ చాట్ నిర్వహించారు. ఎవరైనా నా వద్దకు వచ్చినా నిబంధనల ప్రకారం వెళ్లాలని చెబుతా అన్నారు. అధికారికంగా, రాజకీయంగా ఏం జరిగినా సిఎం కెసిఆర్ దృష్టిలో ఉంటుంది అని పేర్కొన్నారు. నా తనయుడు అమిత్‌కు టికెట్ విషయంలో పార్టీదే తుది నిర్ణయం అని తెలిపారు. పార్టీ అవకాశం ఇస్తేనే అమిత్ పోటీ చేస్తారన్నారు. టికెట్ కోసం పైరవీలు, ప్రాకులాడటం చేయమని చెప్పారు. రాజకీయాలలో గెలుపు ఓటములు సహజమన్నారు. కొంతమంది విజ్ఞత లేకుండా మాట్లాడుతున్నారన్నారు. నోటికి అడ్డు అదుపు లేకుండా కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతున్నాడని విమర్శించారు. నేను భాష ప్రయోగం విషయంలో హుందాగా ఉంటాను. బురదలో రాయివేసే అలవాటు నాకులేదన్నారు. సొంతపార్టీలో అవిశ్వాసాలు మంచి సంప్రదాయం కాదని అన్నారు. వామపక్షాలతో సీట్ల పొత్తు ఖరారయ్యాకే ఉమ్మడి జిల్లాలో అభ్యర్థుల మార్పుపై క్లారిటీవస్తుందని తెలిపారు. వామపక్షాలు బిఆర్ఎస్‌తో పొత్తుకు సుముఖంగా ఉంటాయని పేర్కొన్నారు. కృష్ణాజలాల పంపిణీ విషయంలో కేంద్ర ప్రభుత్వం తాతా ్సరం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎక్కడ పని చేసినా రాజకీయనాయకులకు, ప్రజా ప్రతినిధులకు ఆత్మవిమర్శ అనేది ఉండాలని అన్నారు. నేను చేసేదా కరెక్ట్.. నాకు ఎవరు చెప్పాల్సిన అవసరం లేదని అనుకుంటే బొక్కబోర్ల పడటం ఖాయమన్నారు. తాము చేసే పనులను జనం మెచ్చుతు న్నారా..? ఎలా రిసీవ్ చేసుకుంటున్నారు అనేది ప్రజా ప్రతినిధులు ఆలోచించాలని తెలిపారు.

# ఉమ్మడి నల్గొండ జిల్లాలో వైద్యరంగ అభివృద్ధికై మంత్రి జగదీష్ రెడ్డికి చొరవ

**సూర్యాపేట, జనవరి 22,ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్రం. ఉమ్మడి నల్గొండ జిల్లాలో పలు వైద్య కళాశాల ఏర్పాటుతోపాటు ఏరియా ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సబ్ సెంటర్లలో మౌలిక వసతులు కల్పించడానికై ప్రభుత్వం ఇస్తున్న నిధులతో పాటు జిల్లా స్థానిక నిధులను ఎక్కువ మొత్తంలో వెచ్చిస్తూ ప్రజల ఆరోగ్యం పట్ల అత్యంత శ్రద్ధ వహిస్తున్న గౌరవ మంత్రి జగదీశ్ రెడ్డి అభినందనీయులని తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ఎడిషనల్ డైరెక్టర్ డాక్టర్ అమర్ సింగ్ అన్నారు. జిల్లాలో వైద్య ఆరోగ్య శాఖ కార్యక్రమాలు అమలవు తున్న తీరు సమీక్షించడానికి జిల్లాకు విచ్చేసిన రాష్ట్ర అడిషనల్ డైరెక్టర్ మంత్రివర్యులు జగదీశ్ రెడ్డిని ఆయన క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి జిల్లాలో వైద్య ఆరోగ్యశాఖ కార్యక్రమాలు జరుగుతున్న తీరును ఆయనకు వివరించారు. జిల్లాలో వైద్య ఆరోగ్యశాఖ నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమాలను ఆకస్మికంగా తనిఖీ చేసి వాటిలో పాల్గొన అనంతరం సిబ్బంది పనితీరు మెరుగుపరచుకోవడానికి పలు సూచనలు చేయడం జరిగింది. వర్షాలు పడుతున్న ఈ కాలంలో ఈగలు, దోమలు తదితర కీటకాలతో సంక్రమిత వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున క్షేత్రస్థాయిలో వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ప్రజలకు వ్యాధుల పట్ల ఆరోగ్య విద్యను అందిస్తూ, తీసుకోవాల్సిన పలు జాగ్రత్తల పట్ల ప్రజలందరినీ అప్రమత్తం చేయాలని ఆదేశించారు. గ్రామస్థాయిలో పరిశుభ్రత విషయంలో ఎప్పటికప్పుడు సర్పంచులను, పంచాయతీ కార్యదర్శులను అప్రమత్తం చేయవలసిందిగా వైద్య సిబ్బందిని ఆదేశించారు. ఇట్టి వ్యాధుల విషయంలో ప్రజలందరూ మరియు సర్పంచులు తదితర ప్రజా ప్రతినిధులు అందరూ వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందికి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. వైద్య సిబ్బందికి, ఆశా కార్యకర్తలకు ఇవ్వవలసిన పారితోషకాల విషయంలో నిర్లక్ష్యం వహించకుండా వారికి రావాల్సిన అన్ని రకాల నగదు వారికి ఇప్పించడంలో అధికారులు చొరవ చూపాలని ఆదేశించారు. బోదకాలు వ్యాధిగ్రస్తులందరికీ పరిశుభ్రత కిట్స్ అందే విధంగా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజారోగ్యం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన పల్లె దవాఖానాలు, పట్టణ దవాఖా నాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని తద్వారా ఖిఆరోగ్య తెలంగాణఖి లక్ష్యసాధనలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా తెలంగాణ వైద్య ప్రజారోగ్య ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుదర్శన్ మరియు జిల్లా అధ్యక్షులు భూతరాజు సైదులు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను గౌరవ ఎడిషనల్ డైరెక్టర్ దృష్టికి తీసుకుని వచ్చారు. వారి సమస్యలను డైరెక్టర్ పబ్లిక్ హెల్త్ మరియు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళుతానని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కర్పూరపు హర్షవర్ధన్, కీటక జనిత వ్యాధుల నియంత్రణ జిల్లా అధికారి డాక్టర్ సాహితీ, డ్జాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ కళ్యాణ చక్రవర్తి, ప్రోగ్రాం కోఆర్డినేటర్ షాబుద్దీన్, భాస్కర్ రాజు, వాంకుడోత్ వెంకన్న, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

# పుట్టగొడుగుల్లా వెంచర్లు

భూముల అమ్మకాలపై కన్నేశారు. ఇదిలా ఉంటే ఇటీవల గుండాల మండల కేంద్రంలో ఒక రియల్ ఎస్టేట్ వ్యాపారం అనదికార వెంచర్లు నిర్వహిస్తూ ప్రభుత్వ భూమిని తమ ఆధీనంలో కలుపుకుని ప్లాట్లు కొనుగోలు చేసి లబ్ధిదారులను నమ్మిస్తూ దర్జాగా రిజిస్ట్రేషన్ చేస్తూ అంటగట్టిన సంఘటన సైతం లేకపోలేదు. ఇదిలా ఉండగా హైద్రాబాద్ సమీపంలోనే గుండాల మండలంలోని పరిసర గ్రామాలు సమీపంలో ఉండడంతో రియల్ ఎస్టేట్ వ్యాపారాలు ఈ ప్రాంతంపై కన్నేశారు. తొలుత రియల్ ఎస్టేట్ వ్యాపారులు రైతుల నుండి వ్యవసాయ భూములుగా కొనుగోలు చేస్తూ పట్టాల మార్పిడి చేసుకుంటారు. వాస్తవంగా రియల్ ఎస్టేట్ వ్యాపారులు భూములు కొనుగోలు చేసే సమయంలో వ్యవసాయ భూములుగా పట్టాల మార్చిడి చేసుకుంటారు. కొంతకాలం తరువాత రియల్ ఎస్టేట్ వ్యాపారులు కొనుగోలు చేసిన భూములను వ్యవసాయోతర భూములుగా మార్చుకుంటున్నారు. ఇలా భూములను మార్చుకున్న రియల్‌ఎస్టేట్ నిర్వహకులే ప్రభుత్వానికి ఒక వైపు ఆదాయానికి గండి కొట్టడంతో పాటు మరో వైపు వ్యవసాయోతర భూమిగా మార్చుకున్న భూములను ప్రభుత్వం నుండి అధికారికంగా వెంచర్లుగా అనుమతి పొందాలంటే సదరు భూముల నుండి 10వ వంతు భూమిని సదరు గ్రామపంచాయతీలో గ్రామఅభివృద్ధి కోసం గ్రామపంచాయతీ కార్యదర్శి పేరిట రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉంటుంది. కాగా ఈ సమస్య నుండి తప్పించుకోవాలనే దురుద్దేశ్యంతో రియల్ ఎస్టేట్ వ్యాపారులు దొడ్డిదారిన వ్యవసాయోతర భూములుగా మార్చుకున్న భూములను ఇతర వ్యాపారులకు దర్జాగా గజాలుగా, గుంటలుగా అధికారులను మచ్చిక చేసుకుని మూడు పూలు ఆరు కాయలుగా ప్రభుత్వం ఆదాయానికి భారీగా గండి కొడుతూ క్రయ విక్రయాలను జోరుగా నిర్వహిస్తున్నారు. వాస్తవంగా వ్యవసాయోతర భూములను తిరిగి వ్యవసాయ భూములుగా దర్జాగా పట్టా మార్పిడి జరుగుతున్న సంఘటన వెనుక ఏమిటని పలువురు నిశితంగా ప్రశ్నిస్తున్నారు. ఇదిలా ఉండగా నిబంధనలకు గాలికి వదిలేస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టడంతో పాటు వ్యవసాయోతర భూములుగా పట్టాలు మార్పిడి జరుగుతుందని సదరు గ్రామాల స్థానికులు లిఖితపూర్వకంగా స్థానిక రెవెన్యూ అధికారులకు ఫిర్యాదులు చేస్తే సదరు భూములను ఎట్టి పరిస్థితుల్లో పట్టాల మార్పిడి చేయబోమని ఒకవైపు చెపుతూనే మరోవైపు సదరు ఫిర్యాదుదారులతో రాజీ కుదుర్చుకోమని నేరుగా వారే ఉచిత సలహాలు ఇస్తున్న వ్యవహారాలపై జిల్లా ఉన్నతిధికారులు ప్రత్యేక దృష్టి సారించి గుండాల మండలంలో నిబంధన విరుద్ధంగా ప్రభుత్వ ఆదాయాన్నిగండి కొడుతున్న వ్యక్తులపై కొరడా జలిపిస్తే మరిన్ని అవకతవకలు వెలుగులోకి వచ్చే అవకాశాలు లేకపోలేదు. కాగా మండలంలోని మరిప డిగ, వెల్మజాల, అనంతారం, గుండాల తదితర గ్రామాల్లో అనధికార వెంచర్ల పేరిట భూముల క్రయవిక్రయాల జరపడంతో పాటు నిబంధనలను తుంగలో తొక్కుతూ అమాయక ప్రజలను నట్టేట ముంచుతున్న సంఘటనలపై జిల్లా కలెక్టర్ ఏ మేరకు కొరడా జలిపిస్తారో వేచి చూడాల్సిందే.

# అర్హులు ఓటు హక్కు లేకుండా ఉండొద్దు

**భువనగిరి ప్రభాతవార్త:**

ఓటరు జాబితా రూపకల్పనలో బూత్ లెవల్ ఆఫీసర్ల పాత్ర కీలకమని, ఏ ఒక్క ఓటరు కూడా ఓటు లేకుండా ఉండొద్దని జిల్లా కలెక్టర్ పమేలా స్వత్పతి అన్నారు. శనివారం భువనగిరి మండలానికి సంబంధించి బూత్ లెవల్ అధికారులు, సూపర్వైజర్లకు జరిగిన ఒకరోజు శిక్షణా కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఓటరు జాబితా రూపకల్పనలో బూత్ లెవల్ అధికారుల పాత్ర చాలా కీలకమని, బూత్ లెవల్న ఆఫీసర్లు 6,7,8 ఫారములపై,బిఎల్ఓ యాప్ వినియోగంపై స్పష్టమైన అవగాహన పొందాలని అన్నారు. ఏ ఒక్క ఓటరు కూడా ఓటు లేకుండా ఉండొద్దని, వంద శాతం ఓటరు నమోదు చేయాలని, డూప్లికేట్ ఓటర్లు ఉండొద్దని, క్రాస్ చెక్ చేసుకోవాలని తెలిపారు. ఇంటింటి సర్వేలో ఫారమన 6,7,8లలో కొత్త ఓటర్ల నమోదు, తొలగింపులు, స్వరణలు, నియోజకవర్గ మార్పులపై పరిశీలించి ఓటరు వివరాలు యాప్‌లో పక్కాగా నమోదు చేయాలని, ఇంటి నెంబర్లు సరిగా వేయాలని, 18 సంవత్సరాలు నిండిన వారి వివరాలను తప్పనిసరిగా అడగాలని, తొలగించిన వారి వివరాలను క్షేత్రస్థాయిలో మరోసారి ధ్రువీకరించుకోవాలని, ఒకే ఇంట్లో ఆరు కన్నా అధికంగా ఉన్న ఓట్ల వివరాలు ధ్రువీకరించుకోవాలని తెలిపారు. బూత్ లెవల్ ఆఫీసర్స్ నేషనల్ ఓటర్ సర్వీసు పోర్టల్ వివరాలను కూడా పరిశీలించి నమోదు చేయాలని తెలిపారు. బూత్ లెవల్ అధికారులు రిజిష్టర్ సరిగా నిర్వహించాలని, 1 నుండి 9 వరకు ఉండే స్టేట్మెంట్లు సరిగా పూర్తి చేయాలని, పోలింగ్ కేంద్రాలలో వసతులను పరిశీలించి నమోదు చేయాలని, దివ్యాంగ ఓటర్లకు, వృద్ధులకు ర్యాంపులు ఉండేలా చూడాలని, రెండవ విడుత ప్రత్యేక ఓటరు స్వరణ జాబితా కార్యక్రమాన్ని పకడ్బందీగా రూపొందించాలని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో తహసిల్దార్ వెంకట్‌రెడ్డి, జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్ కే.నర్సి రెడ్డి పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల హేతుబద్ధీకరణకు కసరత్తు ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి..)

పదోన్నతులూ ప్రమాదంలో పడే అవకాశముందని ఉపాధ్యాయులు వాపోతున్నారు.

**ఒకే ప్రాంగణంలో విలీనం..**

ఒకే బడి ఆవరణలో ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలుంటే ప్రాథమిక పాఠశాలను, ప్రాథమికోన్నత పాఠశాలలో విలీనం చేస్తారు. ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలుంటే ప్రాథమికోన్నతలోని 6,7 తరగతులను ఉన్నతలో విలీనం చేసి, 1-5 తరగతుల విద్యార్థులతో ప్రాథమిక పాఠశాలగా మారుస్తారు. బాలురు, బాలికల ఉన్నత బడులుంటే వాటిని మాత్రం విలీనం చేయరు. ఈప్రక్రియలో ఉపాధ్యాయ పోస్టులు ఎక్కువ ఉంటే అవసరమైన చోటుకు బదిలీ చేస్తారు.

**50లోపు ఉంటే ఆంగ్లమాధ్యమం రద్దు...**

రెండు మాధ్యమాల్లో నడుస్తున్న పాఠశాలల్లో తెలుగు మాధ్యమంతో సంబంధం లేకుండా ఆంగ్లమాధ్యమంలో 6-10తరగతుల్లో 50మంది కంటే తక్కువగా ఉంటే ఆపాఠశాలలో ఆంగ్ల మాధ్యమం రద్దు చేస్తారు. తెలుగు మాధ్యమంలో 220లోపు విద్యార్థులుంటే తొమ్మిది మంది ఉపాధ్యాయుల్ని ఇస్తారు. ప్రాథమికోన్నత పాఠశాలలో 6,7 తరగతుల్లో 100లోపు విద్యార్థులుంటే నలుగురిని ఇస్తారు. ఇది ఊరటనిచ్చే విషయం.

**నూతన మార్గదర్శకాలు ఇవ్వాలి..**

హేతుబద్ధీకరణతో ప్రాథమిక పాఠశాలలు ఎక్కువగా నష్టపోయే ప్రమాదం ఉంది. హేతుబద్ధీకరణ చేస్తు 2021 ఆసగ్టులో ఇచ్చిన మార్గదర్శకాలు కాకుండా సవరించి, నూతన మార్గదర్శకాలివ్వాలి. విద్యార్థుల సంఖ్యతో సంబంధం లేకుండా ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడిని నియమించాలని ఉపాధ్యాయ సంఘాల నాయకులు కోరుతున్నారు.

# ఈవీఎం ప్రదర్శన కేంద్రాన్ని ప్రారంభించిన కలెక్టర్

(మొదటి పేజీ తరువాయి..)



ఏర్పాటు చేసిన ఈవిఎం ప్రదర్శన కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించి, నమూనా ఓటింగ్ విధానాన్ని పరిశీలించారు. జిల్లాలో భువనగిరి, ఆలేరు నియోజకవర్గాలకు సంబంధించి ఏర్పాటు చేసిన ఈవిఎం ప్రదర్శన కేంద్రాల ద్వారా, సంచార ప్రదర్శన వాహనాల ద్వారా రాబోయే సాధారణ ఎన్నికలలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు, వివి ప్యాట్ల ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే విధానంపై అవగాహన కల్పించడం జరుగుతున్నందు ప్రజలందరూ ఓటింగ్ విధానంపై అవగాహన పెంపొందించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీపక్ తివారీ, జిల్లా రెవెన్యూ అడిషనల్ కలెక్టరు ఎ.భాస్కరరావు, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ ఎం.నాగేశ్వరాచారి, శ్రీకాంత్, సిబ్బంది పాల్గొన్నారు.

## మణిపూర్ ప్రభుత్వాన్ని తక్షణమే బర్తరఫ్ చేయాలి: టీజీఎస్

హాలియా, ప్రభాతవార్త, జూలై 22:



మణిపూర్‌లో శాంతిని నెలకొల్పేందుకు రాష్ట్రపతి స్పందించి మణిపూర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని తక్షణమే బర్తరఫ్ చేయాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి కొర్ర శంకర్‌నాయక్ డిమాండ్ చేశారు. శనివారం హాలియా గిరిజన బాలుర వసతి గృహంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ గత మూడు నెలల నుండి మణిపూర్‌లో మారణ హోమం జరుగుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు జరిపి శాంతి నెలకొల్పేందుకు చర్యలు తీసుకోకపోవడం వల్ల వందలాది మంది గిరిజనులు, పేదలు హత్యలకు గురవుతుండడంతో పాటు మహిళలపై సామూహిక అత్యాచారాలు జరుగుతున్నాయన్నారు. బీజేపీ పార్టీ అధికార దాహంతో ఓట్ల రాజకీయం కోసం గిరిజన తెగల జాబితాలో 55 శాతంగా ఉన్న గిరిజనేతర మైతి ప్రజలను చేస్తూ బీజేపీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్లనే మణిపూర్‌లో మరణ హోమానికి కారణమని ఆరోపించారు. భరతమాత తలదించుకునే విధంగా ఇద్దరు మహిళలని నగ్నంగా ఊరేగించడతో పాటు సామూహికంగా హత్యాచారానికి పాల్పడడటాన్ని ప్రతి ఒక్కరూ తీవ్రంగా ఖండించాలన్నారు. కార్యక్రమంలో గిరిజన సంఘం పట్టణ అధ్యక్షులు ప్రదీప్‌నాయక్, గణేష్‌నాయక్,అ శోక్, వంశీ, రంగా, భగవాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గోదాదేవి తిరునక్షత్ర వేడుకలు భక్తి పారవశ్యంలో భక్తజనం

### సహస్రనామార్చనలు, విశేష అర్చనలు, భోగాలు, నైవేద్యాలు నిర్వహించిన అర్చకులు

సూర్యాపేట, జనవరి 22,ప్రభాతవార్త:



జిల్లా కేంద్రంలోని సుప్రసిద్ధ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో శనివారం గోదాదేవి తిరునక్షత్ర వేడుకలు పుట్టినరోజు ఘనంగా ఆలయ ప్రధాన అర్చకులు నల్లాన్ చక్రవర్తుల వేణుగోపాలాచార్యులు ఆధ్వర్యంలో ఆండాళ్ గోష్టి భక్త బృందం, వికాస తరంగిణి సభ్యుల కీర్తనలు భజనలతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. ఈ సందర్భంగా అమ్మవారికి నవ కలశ తిరుమంజనస్నపనం అర్చకులు ఘనంగా నిర్వహించారు శనివారం అమ్మవారి పుట్టినరోజు కలిసి రావడంతో ఆలయం భక్తజనంతో సందడిగా నెలకొంది. పూజల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు తదియారాధన అన్నప్రసాదాలు అందజేశారు. సాయంత్రం పట్టుచీరలతో అమ్మవారిని అలంకరించి పూల పల్లకిలో ఆలయ సేవ నిర్వహించారు . ఈ కార్యక్రమంలో అర్చకులు శ్రీహరి ఆచార్యులు సంకర్షణాచార్యులు హరిచరణ్ ఆచార్యులు ఫణి కుమార్ ఆచార్యులు ఆలయ కార్య నిర్వహణ అధికారి వై శ్రీనివాసరెడ్డి ఆండాళ్ గోష్టి, వికాస తరంగిణి భక్త బృందం తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారుల పట్ల మంత్రి జగదీష్ రెడ్డి ఔదార్యం

సూర్యాపేట, జనవరి 22,ప్రభాతవార్త:

సూర్యాపేట చిన్నారుల పై తనకున్న మమకారాన్ని, ప్రేమ అనురాగాలను మరోసారి చాటి చెప్పారు సూర్యాపేట శాసన సభ్యులు, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి గారు. జిల్లా కేంద్రంలోని జవహర్ బాల భవన్ కు చెందిన చిన్నారులు, సంగీతం , డ్యాన్స్ నేర్చుకోవడానికి సరైన మ్యూజిక్ సిస్టం లేకపోవడం తో ఇబ్బంది పడేవారు. విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకురావడం తో వెంటనే స్పందించిన మంత్రి చిన్నారుల కోసం వెంటనే మ్యూజిక్ సిస్టం తానే స్వయంగా కొనిస్తానన్ని హామీ ఇవ్వడం తో పాటు ఇచ్చిన హామీ ప్రకారం నేడు సూర్యాపేట క్యాంపు కార్యాలయం లో నూతన, అధునాతన మ్యూజిక్ సిస్టం ను అందజేశారు. మంత్రి చర్య చిన్నారుల ముఖం లో ఆనంధం వెల్లివిరిసింది.

## మణిపూర్ ఘటన ప్రపంచం ముందు భారతదేశం తలదించుకునే గా ఉన్నది

### ప్రధానమంత్రి మోడీ వెంటనే రాజీనామా చేయాలి

### తల్లమల్ల హసేన్‌మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుమణిపూర్

సూర్యాపేట, జనవరి 22,ప్రభాతవార్త:



రాష్ట్రంలో గిరిజన తెగల పైన గత కొన్ని నెలలుగా జరుగుతున్న హింసాత్మక సంఘటనలను వ్యతిరేకిస్తూ ఈరోజు సూర్యాపేట జిల్లా కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం రైతు బజార్ వద్ద ప్రజాస్వామిక ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నల్లబాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర కమిటీ అధ్యక్షులు న్యాయవాది తల్లమల్ల హసేన్ మాట్లాడుతూ మణిపూర్ రాష్ట్రంలో కుకీ తెగకు చెందిన ఆదివాసీ మహిళలను ముగ్గురిని నగ్నంగా ఊరేగించి సామూహిక లైంగిక దాడి , చేయడం ప్రపంచంలో మన భారతదేశం తలదించుకునేలా ఉన్నదని, మన భారత మాతకు తీవ్ర అవమానం జరిగిందని, వెంటనే మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు తన ప్రధానమంత్రి పదవికి రాజీనామా చేయాలని ప్రజాస్వామ్యవాదులందరూ తీవ్రంగా ఖండించాలని కోరినారు.. కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి , ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోడ శ్రీరాములు మాదిగ తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వసంత సత్యనారాయణ పిల్లే మాట్లాడుతూ , స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు గడిచిన తర్వాత కూడా ఈ దేశంలో బడుగు బలహీన వర్గాలను కులాల పేరుతో, మతాల పేరుతో, వర్గాల పేరుతో ప్రతినిత్యం ఏదో ఒకచోట దౌర్జన్యాలు, హత్యలు, మానభంగాలు జరగడం చాలా విచారకరమని, ఈ దుర్ఘటన పై ప్రజాస్వామ్యవాదులు, రాజకీయ పార్టీలు , ప్రజా సంఘాలు , మహిళా సంఘాలు, విద్యార్థి, యువజన సంఘాలు తీవ్రంగా ఖండిస్తూ నిరసన కార్యక్రమాలు చేపట్టాలని కోరినారు. టిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి నాతి సవేంద్ర కుమార్ , అవాజ్ సంస్థ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ బాధ్యులను కఠినంగా శిక్షించాలని, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ స్ కేసు నమోదు చేయాలని, ఈ సంఘటనపై హైకోర్టు న్యాయమూర్తిచే జ్యుడీషియల్ ఎంక్వయిరీ జరిపించాలని, మానభంగాలకు, హత్యలకు గురి అయిన కుటుంబాలకు కోటి రూపాయల చొప్పున ఎక్స్గ్రేషియా చెల్లించాలని, ఇల్లు కోల్పోయిన బాధితులకు ప్రభుత్వమే ఇండ్లకు నిర్మించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రధాన ప్రతిపక్ష పార్టీ నాయకులు, గౌరవ పార్లమెంటు సభ్యులు మణిపూర్ రాష్ట్రంలో పర్యటించాలని నిజా నిజాలను నిగ్గు తెలిసి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని రాజ్యాంగ హక్కులను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకున్న విధంగా కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి దాసరి దేవయ్య, ఎమ్మార్పీఎస్ సూర్యాపేట నియోజకవర్గ ఇన్చార్జ్ పుట్టల మల్లేశం మాదిగ, మాల మహానాడు సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి గాజుల నరసయ్య, మాల మహానాడు రాష్ట్ర కమిటీ సభ్యులు కాసిమల్లవెంకట నరసయ్య, సీనియర్ న్యాయవాదులు గుంటూరు మధు , బొల్లెద్దు వెంకటరత్నం, కోక రంజిత్ కుమార్, డివైఎఫ్ఐ జిల్లా నాయకులు జై నరసింహ రావు , మాల మహానాడు ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎడ్ల ముక్కంటి, మాల మహానాడు సూర్యాపేట అసెంబ్లీ నియోజకవర్గం అధ్యక్షులు అఖిల్ , మాల మహానాడు సూర్యాపేట జిల్లా యువత అధ్యక్షులు ఎడ్ల కళ్యాణ్ పాల్గొన్నారు

## బిఆర్ఎస్‌లో పలువురు చేరికలు

మిర్యాలగూడ క్రైం, జూలై 22 ప్రభాతవార్త



బిఆర్ఎస్ అధికారంలోకి రావడం ద్వారానే అభివృద్ధి జరుగుతుందని మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. శనివారం బిఆర్టియూ పట్టణ అధ్యక్షుడు మహ్మద్, జిల్లా అధ్యక్షుడు వాజిద్‌ల సమక్షంలో పలువురు ఆటో కార్మికులు బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకోగా వారికి పార్టీ కండువాలు కప్పి ఎమ్మెల్యే ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కృష్ణ, సాహెల్, ఇమ్రాన్, నాగేందర్, భాషా తదితరులు పాల్గొన్నారు.

**డాడీస్‌యాప్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే**

డాడీస్ యాప్‌లో వాహనపత్రాలు సిద్ధంగా ఉండడం వాహనదారులకు ఉపయుక్తమని మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. శనివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో డాడీస్ రోడ్ యాప్ ఆవిష్కరించగా దాని నిర్వాహకులు మాట్లాడుతూ యాప్ అనుసంధానం ద్వారా డ్రైవింగ్ చేసే వారి వాహన పత్రాలు వెంట ఉంచాల్సి న అవసరం ఉండదని, క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే వాహన పత్రాలన్నీ డిస్ప్లే కావడంతో పాటు భీమా, రెన్యూవల్ వివరాలు వస్తాయన్నారు.

## మృతురాలికి శ్రద్ధాంజలి,కుటుంబ సభ్యులకు పరామర్శ

చండూరురూరల్,22జులై,ప్రభాతవార్త:

చండూరు మండలం కస్తాల గ్రామానికి చెందిన సరిపల్లి రమేష్(డీలర్) సతీమణి సరివెల్లి రాణి శనివారం మరణించారు. బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు,కార్యకర్తలు మృత దేహాన్ని సందర్శించి పూలమాల లువేసి నివాళులర్పించి , కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు 10వేల రూపాయలు, కార్యకర్తలు అంతా కలిసి 10వేల రూపాయలు మొత్తం 20వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బొమ్మరబోయిన వెంకన్న,సింగిల్ విండోవైస్ చైర్మన్ గుండమల్ల శ్రీనివాసులు,సర్పంచ్ బెండె ద్రౌపతమ్మ వెంకటరెడ్డి, పాల్గొన్నారు.

## ఒకే చోట ఓటు హక్కు కలిగి ఉండాలి

### ఎమ్మార్వో అర్చనరెడ్డి

చండూరు,22జులై,ప్రభాతవార్త:

ఎవరైనా సరే ఒకే చోట ఓటు హక్కును కలిగి ఉండాలని,రెండు చోట్ల ఓటు హక్కును వినియోగించడం ఎట్టి పరిస్థితుల్లో వీలుండదని ఎమ్మార్వో అర్చనరెడ్డి అన్నారు.స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో శనివారం జరిగిన అన్ని పార్టీల మీటింగ్‌లో మాట్లాడారు. ఓటరు నమోదు అనేది నిరంతర ప్రక్రియఅని, ఎప్పుడైనా ధరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఓటరు జాబితాలు అన్ని పారదర్శకంగా ఉంటాయన్నారు. బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బొమ్మరబోయిన వెంకన్న మాట్లాడుతూ మున్సిపాలిటీలో ఉండే వ్యక్తులకు గ్రామాలలో ఓటు హక్కు కలిగించడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. స్థానికంగా ఉండకపోయినా వారికి ఓటు హక్కును ఎలా ఇచ్చారో తెలియజేయాలన్నారు.ఓటు హక్కుకోసం సదరు వ్యక్తులు సమర్పించిన ఆధారాలను కూడా తమకు అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ సైదులు, అధికారులు ప్రవీణ్, శ్రీజన్, శ్రీను, సీనియర్ జర్నలిస్టు రాపోలు ప్రభాకర్, నాయకులు బొడ్డు వెంకటేశ్వర్లు, ప్రభుదాస్, తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన జెఈఈ విద్యార్థికి డాక్టర్ల ఆర్థిక సహాయం

దేవరకొండ,22జులై,ప్రభాతవార్త:



నల్లగొండ జిల్లా పెద్దవూర మండలం కుంకుడు చెట్టు తండాకు చెందిన రమావత్ లాల్‌ప్రసాద్ నాయక్ అనే విద్యార్థికి జెఈఈ 2023లో 97వ ర్యాంకు వచ్చింది.పై చదువులకు ఆర్థిక స్తోమతలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న తరుణంలో లాల్‌ప్రసాద్ కుటుంబ దీన స్థితిని తెలుసుకున్న దేవరకొండ పట్టణానికి చెందిన డాక్టర్ శంకర్ నాయక్,డాక్టర్ విజయలు పై చదువులకు సహాయం అందించాలని నిర్ణయించుకున్నారు. దీంతో శనివారం లాల్ ప్రసాద్ నాయక్‌కు 20వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా ఆర్థిక సహాయం అందించిన డాక్టర్లకు లాల్‌ప్రసాద్‌నాయక్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# కోదాడకు చేరుకున్న అమరావతి రాజధాని పాదయాత్ర

**కోదాడ రూరల్, జూలై 22 (ప్రభాతవార్త)**

అమరావతిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఏకైక రాజధానిగా కొనసాగించాలంటూ అమరావతి పరిరక్షణ సమితి అధ్యక్షుడు కొలికపూడి శ్రీనివాసరావు చేస్తున్న రాజధాని నుండి రాజధాని వరకు పాదయాత్ర శనివారం కోదాడ పట్టణానికి చేరుకుంది. ఈ సందర్భంగా స్థానిక నాయకులు వారి యాత్రకు సంఘీభావం తెలుపుతూ పెద్ద ఎత్తున స్వాగతం పలుకుతూ పట్టణంలో ఎన్టీఆర్ విగ్రహాలకు నివాళులు అర్పించి ర్యాలీ నిర్వహించారు. అనంతరం దుర్గాపురం వద్ద కాకతీయ సేవా సమితి కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ విభజన చట్టం ప్రకారం ఉమ్మడి రాజధానిగా హైద్రాబాద్ 10 సంవత్సరాల కాలం పూర్తి కావస్తున్నప్పటికీ నేటికీ ఆంధ్రప్రదేశ్ రాజధాని ఏదో చెప్పుకోలేని పరిస్థితి ఉందన్నారు. టిడిపి ప్రభుత్వం అమరావతిని



ఆంధ్రప్రదేశ్ రాజధానిగా ప్రకటిస్తూ జగన్ మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత మూడు రాజధానుల పేరుతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని విమర్శించారు. హైకోర్టు తీర్పును గౌరవించి అమరావతి మాస్టర్ ప్లాన్ ప్రకారం రాజధానిగా అభివృద్ధి చేయాలన్నారు. అమరావతిని మురికివాడగా చేసే ఆర్ ఫైవ్ జోన్‌ను వెంటనే రద్దు చేయాలన్నారు. తెలుగు ప్రజలు ఎక్కడ ఉన్నా తెలుగు వారంతా ఒక్కటేనని తాను చేస్తున్న యాత్రకు దారి పొడవునా తెలంగాణ ప్రజలు ఆదరించి ఘన స్వాగతం పలికారని వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాలు అభివృద్ధి పథంలో నడవాలని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో టిడిపి నియోజకవర్గ కోఆర్డినేటర్ ఒరుగంటి ప్రభాకర్, పెదనాటి వెంకటేశ్వర రావు, వేమూరి సురేష్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ముత్తినేని సైదేశ్వరరావు, కొత్త రాంబాబు, ముండ్రా రవి, టిడిపి పట్టణ అధ్యక్షుడు ఉప్పగండ్ల శ్రీనివాసరావు, మహిళా కార్యదర్శి ఉప్పగండ్ల సరోజ, రైతు సంఘం నాయకులు ఉన్నం హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కెఎల్ నర్సింహరావు 21వ వర్ధంతి

**మునగాల, జూలై 22 (ప్రభాతవార్త)**

మండల పరిధిలోని రేపాల గ్రామంలో దివంగత కెఎల్ నర్సింహరావు 21వ వర్ధంతి గ్రామ వెలుగు నాట్య మండలి, కెఎల్ మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ వెలుగు నాట్య మండలి అధ్యక్షుడు పోనుగోటి రంగా కెఎల్ నర్సింహరావు విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కెఎల్ నర్సింహరావు రేపాల గ్రామంలో జన్మించడం రేపాల ప్రాంతానికి గర్వకారణమన్నారు. తెలంగాణ తొలి మాండలిక భాషలో అనేక రచనలు చేశారన్నారు. 1946లోనే గ్రామ వెలుగు నాట్య మండలిని ఆయన స్థాపించారన్నారు. అప్పటి నుండి నేటి వరకు గ్రామ వెలుగు నాట్యమండలిలో వందలాది మంది కళాకారులను తయారు చేశారన్నారు. రేపాల శ్రీ లక్ష్మీనర్సింహస్వామి బ్రహ్మోత్సవాల్లో గ్రామ వెలుగు నాట్య మండలి పాత్ర చాలా ముఖ్య



మైందన్నారు. ఉత్సవాల్లో నాట్యమండలి తరపున నాటకాలు వేయడం జరుగుతుందని తెలిపారు. అప్పట్లో గ్రామానికి కరెంట్ తీసుకురావడంతో ఆయన పాత్ర చాలా కీలకమన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో విప్లవ శంఖం అనే నాటిక ప్రదర్శన తెలంగాణలోని అన్ని జిల్లాల్లో గ్రామానికి చెందిన కళాకారులు వెళ్లి గ్రామ వెలుగు నాట్యమండలి పక్షాన ప్రదర్శించారన్నారు. ఈ ప్రదర్శన కెఎల్ నర్సింహరావుకు గొప్ప పేరు తీసుకువచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో కెఎల్ మెమోరియల్ ట్రస్టు ప్రధాన కార్యదర్శి పందిరి పుల్లారెడ్డి, వృద్ధ కళాకారులు గవిని కోటయ్య, మాచర్ల రామయ్య, సారిక లింగయ్య, గండు నారాయణ, సొంటె పరశురాములు, బత్తుల నరసయ్య, జూనియర్ కళాకారులు గవిని పెద్ద లక్ష్మీనర్సింహం, తోకల సైదులు, కుంటిగొర్ల వెంకటేశ్వర్లు, సారిక పెదరామయ్య, రావులపెంట రాజబాబు, గండు హనుమంతు, పాముల రాఘవేందర్, జంపాల సైదులు, పల్లి జానారెడ్డి, రావు జానకమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కోదాడ వార్త



## తీజ్ పండుగలో పాల్గొన్న ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్

**అనంతగిరి, జూలై 22 (ప్రభాతవార్త)**



మండల పరిధిలోని బొజ్జగూడెం తండాలో గిరిజనుల ఆరాధ్య దైవం సీత్లా భవాని(తీజ్) పండుగలో కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనులు పంటలు పుష్కలంగా ఉండాలని, పశు సంపద పెరగాలని, అటవీ సంపద పెరగాలని, ఎవరూ రోగాల బారిన పడకుండా అందరూ బాగుండాలని జరుపుకునే ఈ పండుగను అందరూ వైభవంగా నిర్వహించడం సంతోషంగా ఉందని ఆయన తెలిపారు. కోరిన కోర్కెలు తీర్చే తల్లి సీత్లా దేవి పండుగను ప్రతి ఏటా ఐకమత్యంతో జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. ప్రత్యేక పూజలు చేసి నైవేద్యం సమర్పించి మంచి పంటలు పండి రైతులకు మంచి దిగుబడి వచ్చే విధంగా అమ్మవారిని కోరుకుంటున్నామన్నారు. గిరిజన వేషధారణలతో మహిళలు పాటలు పాడుతూ నృత్యాలు చేస్తూ పురుషులు డప్పు చప్పుళ్లు చేస్తూ మొలకెత్తిన వరి నార్లను నెత్తిన పెట్టుకుని ప్రదర్శనగా వెళ్లి దేవతలకు సమర్పిస్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గింజుపల్లి రమేష్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు గుగులోతు శ్రీనివాస్‌నాయక్, సూర్యనాయక్, స్థానిక సర్పంచ్ వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ పంతులు, లచ్యా, గ్రామశాఖ అధ్యక్షుడు భూక్యా రవి, భూక్యా కోటేశ్వరరావు, దారావత్ హుస్సేన్‌నాయక్, వాసు, గుగులోతు రవి, ధరావత్ రామకృష్ణ, సుబ్బారావు, ఠాగూర్, రాంప్రసాద్, బాణావత్ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## భోజనశాల నిర్మాణానికి రూ. 51,116 విరాళం

**నడిగూడెం, జూలై 22 (ప్రభాతవార్త)**



స్థానిక శ్రీ షిర్డి సాయిబాబా మందిరంలో భోజనశాల నిర్మాణానికి గాను దాత ముందుకు వచ్చి విరాళం అందజేశారు. మునగాల మండలం నారాయణ గూడెం గ్రామానికి చెందిన ఊటూ ౭రి నాగేశ్వరరావు, జాన్సీ లక్ష్మి దంపతులు రూ. 51,116 విరాళాన్ని శనివారం సాయి ట్రస్టు అధ్యక్షుడు మండవ వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి అనంతుల కృష్ణయ్యకు అందజేశారు. ఈ సందర్భంగా దాతలను అభినందించారు. దాతలు గతంలో సాయి మందిరంలో దుని నిర్మాణాన్ని స్వంత ఖర్చులతో చేపట్టి పలుమార్లు అన్నదాన నిర్వహణకు ఆర్థిక సహాయం అందజేశారు.

## ఇంటింటికి మొక్కల పంపిణీ

**నడిగూడెం, జూలై 22 (ప్రభాతవార్త)**

వర్షాలు కురుస్తుండడంతో 9వ విడత హరితహారంలో భాగంగా గ్రామాల్లో సర్పంచ్‌లు ఇంటింటికి మొక్కల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. వేణుగోపాలపురం, తెల్లబెల్లి, రత్నవరం గ్రామాల సర్పంచ్‌లు గండమళ్ల స్వరూపా వెంకన్న, దేవబత్తిని వెంకటనర్సయ్య, పగడాల పద్మ ప్రభాకర్‌రెడ్డి తదితరులు శనివారం ఇంటింటికి తిరుగుతూ ఆరు మొక్కల చొప్పున అందజేశారు. మొక్కలను నాటి సంరక్షించుకోవాలని సూచించారు. వర్షాలు కురుస్తున్నందున మండలంలో నిర్ణయించిన లక్ష్యాన్ని పూర్తి చేసేందుకు మొక్కల పంపిణీ, నాటే కార్యక్రమం కొనసాగుతుంది. మండల పరిషత్ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు.

## దాశరథి రచనలతో ప్రజల్లో చైతన్యం

**కోదాడ రూరల్, జూలై 22 (ప్రభాతవార్త)**



తెలంగాణ ఉద్యమంలో స్వేచ్ఛ, స్వాతంత్ర్యం కోసం తన రచనలతో ప్రజల్లో చైతన్యం కల్పించిన గొప్ప మహోన్నతమైన వ్యక్తి దాశరథి కృష్ణమాచార్యులు అని పలువురు ప్రముఖులు పేర్కొన్నారు. శనివారం దాశరథి 99వ జయంతి సందర్భంగా పట్టణంలోని బాపూజీ శాఖా గ్రంథాలయంలో చైర్మన్ షేక్ రహీమ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పలువురు పట్టణ ప్రముఖులతో కలిసి వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నా తెలంగాణ కోటి రతనాల వీణ అని నినదించి నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా గళం విప్పి పీడిత ప్రజల సామాజిక సమస్యలపై దాశరథి సాగించిన పోరాటం నిరుపమానం అన్నారు. అభ్యుదయ భావాలతో అనేక రచనలు చేసి ప్రజలను చైతన్యం చేశారని ఈ సందర్భంగా వారి సేవలను కొనియాడారు. వారి ఆశయాల సాధన కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ చైర్మన్ రహీం, లైబ్రేరియన్ మంగా, ఉపాధ్యక్షుడు టి. రాధాకృష్ణ, గోపాల్, పుప్పాల కృష్ణమూర్తి, గడ్డం నర్సయ్య, జార్జి, హనుమంతరావు, వెంకట్, రామకృష్ణ, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# బిఎస్పీలో చేరికలు

**కోదాడ టౌన్, జూలై 22 (ప్రభాతవార్త)**

కోదాడ నియోజకవర్గంలో గ్రామ గ్రామాలన పార్టీ బలోపేతం చేసే దిశగా బహుజన సమాజ్ పార్టీ విస్తరిస్తుందని ఆ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి పిల్లుట్ల శ్రీనివాస్ అన్నారు. దానిలో భాగంగానే శనివారం నడిగూడెం మండలం చాకిరాల గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త, న్యాయ పరిరక్షణ సేవా సమితి సభ్యులు మాతంగి ఏసుబాబు పిల్లుట్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో బిఎస్పీలో చేరారు. ఏసుబాబు పార్టీలో చేరడం పార్టీకి ఎంతో బలమని వారి అనుభవం పార్టీ అభివృద్ధికి దోహదపడుతుందని అన్నారు. ఈ సందర్భంగా ఏసుబాబు మట్లాడుతూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ నాయకత్వానికి ఆకర్షితుడినై పిల్లుట్ల శ్రీనివాస్ నాయకత్వాన్ని బలపర్చి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ జిల్లా కార్యదర్శి సాలే చంటి, కాంపాటి శ్రావణ్‌కుమార్, షేక్ అజార్ బాబా, నూక గోపాలస్వామి, కొండా ఉపేందర్‌గౌడ్, యరసాని కృష్ణ, కాంపాటి వీరస్వామి, వెంకటేష్, సాలె గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.



# మణిపూర్ ఘటనకు పాల్పడిన నిందితులను ఉరితీయాలి

కొండమల్లేపల్లి, జూలై 22 (ప్రభాతవార్త)

మణిపూర్‌లో గత రెండు నెలల క్రితం జరిగిన గిరిజన మహిళను నగ్నంగా ఊరేగించి అత్యాచారం చేసిన ఘటన గత కొద్దిరోజుల క్రితం దేశంలో వెలుగుచూసి వచ్చిన ఘటనల మీద శనివారం దేవరకొండ పట్టణంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈకార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ మణిపూర్‌లో జరిగిన గిరిజన మహిళల నగ్న ఊరేగింపు, సామూహిక అత్యాచార ఘటన సభ్య సమాజం తలదించుకునే విధంగా ఉందని అన్నారు. ఇలాంటి ఘటనకు పాల్పడిన సుమారు 1000మందికి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈఘటనపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు త్వరితగతిన ఘటనకు పాల్పడిన వారిని ఉరితీయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమం మాల మహానాడు దేవరకొండ డివిజన్ అధ్యక్షుడు యేకుల సురేష్, ప్రధాన కార్యదర్శి మేడ సైదులు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ప్రజా సంఘాల జెఏసి నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు కంబాలపల్లి వెంకటయ్య, బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్‌గౌడ్, దేవరకొండ నియోజకవర్గం బిసి సంఘం ప్రధాన కార్యదర్శి చొల్లేటి భాస్కరాచారి, ముదిరాజ్ సంఘం దేవరకొండ పట్టణ అధ్యక్షుడు రాచమల్ల నాగయ్య,



నేషనల్ హ్యూమన్ రైట్ నల్లగొండ జిల్లా సెక్రటరీ జిల్లా రాములు, బిసి మైనార్టీ సెల్ దేవరకొండ మండల అధ్యక్షులు అబ్దుల్ కలాం, వికలాంగుల హక్కుల పోరాట నాయకులు సభావత్ రవీంద్రనాయక్, నక్కల శాంతిరాజు, గార్లపాటి గోవర్ధన్, ముదిరాజ్ నాయకులు కొప్పర శ్రీను, నీలం ప్రవీణ్, సిపిఎం బిజిలి లింగయ్య, విద్యార్థి సంఘ నాయకులు యుఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు, సేవానాయక్, వంగూరు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# కెజిబివిలో అధ్యాపకులను నియమించాలి

నాంపల్లి, జూలై 22 (ప్రభాతవార్త)

స్థానిక కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయంలో అధ్యాపకులను నియమించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకారపు నరేష్, ఖమ్మం పాటి శంకర్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భారత విద్యార్థి సమాఖ్య జిల్లా సైకిల్ యాత్ర బృందం శనివారం మండల కేంద్రానికి చేరుకుంది. ఈ సైకిల్ యాత్రకు ప్రజా నాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు బొట్టు శివకుమార్, ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ముదిగొండ మురళీకృష్ణలు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కెజిబివిలను అప్‌గ్రేడ్ చేసి అధ్యాపకులను నియమించ లేదన్నారు. విద్యా సంస్థలు ప్రారంభమై రెండు నెలలు కావస్తున్నా సబ్జెక్టులకు సంబంధించిన అధ్యాపకులను నియమించక పోవడంతో పేద, మధ్య తరగతి విద్యార్థులు నష్ట పోతున్నారన్నారు. వెంటనే అధ్యాపకులను నియమించాలని, హాస్టల్‌లో వంట మనుషులు లేక గత 15 రోజులుగా విద్యార్థినిలే వంట పనులు చేసుకుంటు న్నారన్నారు. ప్రభుత్వం తక్షణమే అధ్యాపకులను, వర్కర్లను నియ మించి విద్యార్థినిల ఇబ్బందులు తీర్చాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళనకు పిలుపు నివ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రమావత్ లక్ష్మణ్, కొర్రా సైదా నాయక్, కోరె రమేష్, రవీందర్, జగన్ నాయక్, సంపత్, చందు, నవదీప్, శ్రవణ్, రాహుల్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

మునగాల, జూలై 22 (ప్రభాతవార్త)

తెలంగాణ గ్రామపంచాయితీ ఉద్యోగ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి బాదె నర్సయ్య, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం జెఏసి పిలుపు మేరకు 17వ రోజు రాష్ట్ర వ్యాప్త సమ్మెకు మద్దతుగా ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి బాదె నర్సయ్య, బచ్చలకూర స్వరాజ్యంలు మద్దతు తెలిపి మాట్లాడారు. గ్రామ పంచాయితీ సిబ్బంది అందరినీ పర్మినెంట్ చేయాలని, గుర్తింపు కార్డులు ఇవ్వాలని, పనిభద్రత కల్పించాలని, పంచాయితీ కార్మికుల జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు పెంపు చేయాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేసి పాత పద్ధతిని కొనసాగించాలన్నారు. కారోబార్, బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శులుగా నియమించాలని వారి న్యాయమైన డిమాండ్లను పరిష్క



రించాలని కోరుతూ ఎంపీడీవో కార్యాలయం ముందు జరుగుతున్న సమ్మెకు జిల్లా కమిటీ పూర్తి సహాయ సహకారాలు, మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసిమేకల వెంకటేశ్వర్లు, ఎం. వెంకన్న, నర్సయ్య, వస్రాం, పరశురాములు, ముత్తయ్య, సైదులు, గోపిరెడ్డి, రమేష్, మల్సూరు, రాజేష్, నర్సయ్య, రాజు, సీతారాములు, కుమారి, పార్వతి, రేణుక, గోపయ్య, మరియమ్మ, రాములమ్మ, సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఐఐటీ సాధించిన శివాజీకి ఆర్థిక సహాయం

పెద్దవూర, జూలై 22 (ప్రభాతవార్త):



పెద్దవూర మండలం పొట్టేవానితండాకి చెందిన రమావత్ శివాజీ నిరుపేద కుటుంబంలో పుట్టాడు. తల్లిదండ్రులు పండ్ల బండి పెట్టుకుని జీవనం సాగిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటూ ఐఐటీలో జార్ఖండ్‌లోని ధనా బ్రెజ్ యూనివర్సిటీలో సీట్ సాధించాడు. కానీ అక్కడికి వెళ్లాలంటే ఖర్చులకు ఇబ్బంది పడుతూ దాతల సహకారం కోసి వేసి చూస్తున్నాడు. ఇలాంటి పరిస్థితుల్లో పాఠశాల ఉపాధ్యాయులు ఇరుమాది పాపిరెడ్డి గారు ప్రత్యేక చొరవ తీసుకుని హెల్పింగ్‌హ్యాండ్ అసోసియేషన్ ప్రతినిధులను సంప్రదించి వారి చేత రూ.20వేల ఆర్థిక సహాయం అందేలా చేశారు. ఇప్పటికే ఆ విద్యార్థి జార్ఖండ్ రాష్ట్రంలోని ఐఐటి ధనబాద్లో కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్‌లో అడ్మిషన్ పొందియున్నాడు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు అయిన నిమ్మల సాయిరెడ్డి, మిట్టపల్లి రవి, అన్నపరెడ్డి, అజయ్, వంశీ, సుమన్, సాయిచంద్ర, కూరేళ్ల కృష్ణచారి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# యాదవ గర్జనను విజయవంతం చేయండి

ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ :

హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్‌లో ఆగస్టు 8న జరగనున్న యాదవ గర్జనను విజయవంతం చేయాలని యాదవ సంఘం జాతీయ అధ్యక్షుడు మేకల రాములు పిలుపునిచ్చారు. నల్లగొండలో శుక్రవారం యాదవ గర్జనను విజయవంతం చేయాలని కోరుతూ రూపొందించిన గోడ పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు తిరుమల యాదవ్, బిఆర్ఎస్ నాయకుడు పిల్లి రామరాజు యాదవ్, రాష్ట్ర అధ్యక్షులు శక్తి వంశిమోహన్, రాష్ట్ర ఉపాధ్యాక్షుడు శ్రీనివాస్, దూదిమెట్ల సత్తయ్య, ముంత ఆంజనేయులు, ఎర్రగొళ్ల నాగరాజు, ఎడ్ల కృష్ణయ్య, ఆగు మల్లేష్, సైదులు, సతీష్, నవీన్ తదితరులు ఉన్నారు.



# ఆర్థిక సాయం అందజేత

మర్రిగూడ, జూలై 22 (ప్రభాతవార్త)

మండల పరిధిలోని మేటిచందాపురం గ్రామంలో నీలకంఠం ఎట్టమ్మ(80) ఆకస్మికంగా మృతి చెందింది. నామాపురం ఎంపిటిసి ఊరి పక్క సరిత నగేష్ ఎట్టమ్మ మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు. రూ. 10 వేలు ఆర్థిక సాయంగా కుటుంబ సభ్యులకు అందజేశారు.

# విద్యార్థులు సర్టిఫికేట్లతో హాజరు కావాలి

ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ :

2023-24 విద్యా సంవత్సరం బెస్ట్ అవెలబుల్ స్కూల్ ప్రవేశం కొరకు దరఖాస్తు చేసుకుని డ్రా ద్వారా ఎంపిక అయిన 1వ తరగతి ఎస్సి విద్యార్థులు ఈనెల 25వ తేదిన, 5వ తరగతి ఎస్సి విద్యార్థులు ఈనెల 26వ తేదిన తమ ఒరిజినల్ సర్టిఫికేట్లతో ఉదయం 11గంటలకు కలెక్టరేట్‌లోని ఉప సంచాలకులు కార్యాలయంకు హాజరు కావాలని జిల్లా ఉప సంచాలకుల శాఖ అధికారి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

చిట్యాల, జూలై 22 (ప్రభాతవార్త)

జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన శనివారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మిర్యాలగూడ నుండి హైద్రాబాద్‌కు వెళ్తున్న వ్యాగన్ ఆర్ కారు ముందు టైరు పంక్చర్ కావడంతో కారు అదుపు తప్పి రోడ్డు పక్కన గల చెట్లను ఢీకొట్టి రహదారిపై నడుచుకుంటూ వెళ్తున్న వ్యక్తిని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో సదరు వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందారు. మృతి చెందిన వ్యక్తి మునుగోడు మండలం చీకటిమామిడి గ్రామ వాసిగా గుర్తించారు. కారులో ముగ్గురు వ్యక్తులు ప్రయాణిస్తున్నారు.

# నిధుల దుర్వినియోగంపై డిఎల్‌పిఓ విచారణ

వేములపల్లి, జూలై 22 (ప్రభాతవార్త)



మండలంలోని శెట్టిపాలెం గ్రామపంచాయితీలో నిధుల దుర్వినియోగం జరిగిందన్న అభియోగాలపై శనివారం డిఎల్‌పిఓ ప్రతాప్ నాయక్ విచారణ చేపట్టారు. గ్రామపంచాయితీలోని నిధుల దుర్వినియోగం జరిగిందని ఆరోపిస్తూ శెట్టిపాలెం గ్రామానికి చెందిన సమాచార హక్కు పర్యవేక్షణ సేవాసమితి రాష్ట్ర అధ్యక్షుడు అనంతాచారి ఇటీవల కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈమేరకు ఫిర్యాదుదారుడి సమక్షంలో గ్రామపంచాయితీ సర్పంచ్ సెక్రటరీ వాంగ్మూలాలను నమోదు చేశారు. గ్రామపంచాయితీ ఎంబి రికార్డులు క్యాష్‌బుక్స్ ఇతర రికార్డులను స్వాధీనం చేసుకున్నారు. రికార్డులను పరిశీలించిన అనంతరం నెలరోజుల్లో జిల్లా పంచాయితీ అధికారికి నివేదికను సమర్పించినట్లు డిఎల్‌పిఓ తెలియజేశారు.

# మోకాళ్లపై నిలబడి కార్మికుల నిరసన

నడిగూడెం, జూలై 22 (ప్రభాతవార్త)



సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గ్రామపంచాయితీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె 17వ రోజుకు చేరింది. మండల కేంద్రమైన నడిగూడెంలో శనివారం మోకాళ్లపై నిలబడి కార్మికులు నిరసన తెలిపారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా వారు సమ్మెను కొనసాగిస్తున్నారు. ప్రభుత్వం చర్చలకు పిలిచి సమస్యల పరిష్కారానికి చొరవ చూపకపోవడం అన్యాయమన్నారు. గ్రామాల్లో పారిశుద్య పనులు స్తంభించడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. పలువురు నాయకులు వారి సమ్మెకు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో పారిశుద్య సంఘం నాయకులు నాగరాజు, సుభాని, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగం ఉపాధి సమస్యలపై రానున్న రోజుల్లో సర్వే కార్యక్రమాలు నిర్వహించాలి

### - ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి

*నల్లగొండటౌన్ జూలై 22 ప్రభాతవార్త*

పెరుగుతున్న ధరలు, మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు, నిరుద్యోగం, ఉపాధి సమస్యలపై అవగాహన కోసం రానున్న రోజుల్లో సర్వే కార్యక్రమాలు నిర్వహించాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి పిలుపునిచ్చారు. శనివారం నల్లగొండ పట్టణ కమిటి సమావేశం కుంభం లక్ష్మమ్మ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరై పాలడుగు ప్రభావతి మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం గత పది సంవత్సరాలుగా అధికారంలోకి వచ్చిన నాటి నుండి మహిళలకు భద్రత కరువైందన్నారు. రోజు ఏదో ఒక మూల దాడులు, దౌర్జన్యాలు, అత్యాచారాలు, హత్యలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రేపటి నుండి జరగబోయే ఐద్వా సర్వేలకు నల్లగొండ పట్టణంలోని మహిళలంతా సహకరించాలని కోరారు. పట్టణంలో ఉపాధి హామీ పనులు కల్పించాలని, పొదుపు సంఘాల మహిళలు చనిపోతే వారు తీసుకున్న లోన్ మాఫీ చేయాలని, అభయహస్తం మహిళలకు పెన్షన్లు ఇవ్వాలని రాష్ట్రవ్యాప్తంగా సర్వేలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సర్వేల



అనంతరం జీపుజాతాలు, ఎంపిడివో ఆఫీస్ ముందు ధర్నాలు, వినతిపత్రాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. భేటీ బచావో భేటీ పడావో అనే నినాదం మహిళల పట్ల చెప్పుకోవడానికి మాత్రమే ఆచరణలో లేదని ఐద్వా పట్టణ కార్యదర్శి భూతం అరుణకుమారి అన్నారు. మహిళలపై అఘాయిత్యాలు తగ్గకపోతే ఐద్వా క్షేత్రస్థాయిలో ఉద్యమాలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా కమిటి సభ్యులు బొల్లేపల్లి మంజుల, ప్రసన్న, సుశ్రత్, ఉన్నీసా, పుష్పలత పాల్గొన్నారు.




## ప్రజలను చైతన్యం చేసిన కలం యోధుడు దాశరధి కృష్ణమాచారి

### -జిల్లా గ్రందాలయ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి

*నల్లగొండటౌన్ జూలై 22 ప్రభాతవార్త*



నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా తన రచనల ద్వారా ప్రజలను చైతన్యం చేసిన కలం యోధుడు దాశరధి కృష్ణమాచారి అని జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి అన్నారు. శనివారం జిల్లా కేంద్ర గ్రంధాలయం నల్లగొండలో దాశరధి 99వ జయంతి కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా హాజరై ప్రసగించారు. ఈ సందర్భంగా దాశరధి చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. దాశరధి జ్వలించే నిలువెత్తు పద్యానికి చిరునామా అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ కార్యదర్శి బి.బాలమ్మ, రచయిత కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, గ్రంధాలయ సిబ్బంది యన్.నర్సింహారెడ్డి, కట్ట నాగయ్య, గ్రంధాలయ పాఠకులు పాల్గొన్నారు.

# వినూత్న రీతిలో పంచాయతీ కార్మికుల నిరసన

### కట్టంగూర్ సంతలో బిక్షాటన

### - మద్దతు పలికిన మేడి ప్రియదర్శిని

*కట్టంగూర్, జూలై 22 ప్రభాతవార్త*

గత 17రోజులుగా తమ సమస్యల పరిష్కారం కోసం దీక్షలను కొనసాగిస్తున్న పంచాయతీ కార్మికులు శనివారం వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేశారు. ఎంపిడిఓ కార్యాలయం ఎదుట దీక్ష చేసి డప్పుచప్పుళ్లతో ర్యాలీ గా బయలుదేరి బిక్షాటన చేపట్టారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్మికుల దీక్షలకు బిఎస్‌పి నకిరేకల్ నియోజకవర్గ ఇన్‌చార్జి మేడి ప్రియదర్శిని పాల్గొని వారికి మద్దతుగా దీక్షలో కూర్చొని వారితో కలిసి బిక్షాటన చేపట్టారు. ఎంపిడిఓ కార్యాయం నుంచి ర్యాలీగా బయలుదేరి శనివారం సంత కావడంతో సంతలో కూడా బిక్షాటన చేపట్టారు. ఈసందర్భంగా బిఎస్‌పి నేత మేడి ప్రియదర్శిని మాట్లాడుతూ గత 17రోజులుగా గ్రామ పంచాయతీ కార్మికులు రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేస్తున్నా బిఆర్ ఎస్ ప్రభుత్వం పట్టించుకోవడంలేదని, చాలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. ఎన్నోఏండ్లుగా పంచాయతీల్లో పనిచేస్తున్న సిబ్బందిని క్రమబద్ధీకరించకుండా, వారికి పనికి తగ్గ వేతనం ఇవ్వకుండా ప్రభుత్వం గ్రామ పంచాయతీ సిబ్బందితో వెట్టిచాకిరీ చేయిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ పంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లు అయినా గ్రామపంచాయతీ కార్మికులకు 19500 వేల జీతం ఇస్తూ వారిని ప్రభుత్వం ఉద్యోగులుగా గుర్తించాలని, మల్టీవర్స్ వర్కర్స్ అనే పదాన్ని తొలగించి, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, గ్రామపంచాయతీ లకు వ్యతిరేకంగా ఉన్న 50జిఓను ఎత్తివేయాలని ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం




పరిష్కారం చేయాలని డిమాండ్‌చేశారు. లేనిఎడల బిఎస్‌పి ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను చేపడుతామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో బిఎస్‌పి నియోజకవర్గ అధ్యక్షులు గద్దపాటి రమేష్, కేతేపల్లి మండల అధ్యక్షులు ఎడ్ల విజయ్, చిట్యాల మండల అధ్యక్షులు గ్యార శేఖర్, కోశాధికారి మునుగోటి సత్తయ్య, కట్టంగూర్ మండల కోశాధికారి ఏరు వెంకన్న, గ్రామ పంచాయతీ కార్మికుల జిల్లా ఉపాధ్యక్షులు పొన్న అంజయ్య, మండల అధ్యక్షులు కత్తుల రామలింగయ్య, కానుగు వెంకన్న, ఏకుల యాదమ్మ, కాసార్ల స్వప్నారెడ్డి, పున్నంరాజు వెంకన్న, నర్సింగ్ శ్రీను, గూడుగుండ్ల వెంకటయ్య, బండారి యాదయ్య, మేడి మైసయ్య, మేడి శంకర్, పల్లె జానయ్య, మేడి అంజమ్మ, ఊట్కూరి సైదులు, చిలుముల వెంకన్న, బండారి దుర్గమ్మ, ఎల్లమ్మ, దుర్గమ్మ, వినోద, మైసయ్య, ఊట్కూరు సైదులు, చిలుముల వెంకన్న, పాలడుగు బాలు, చిలుముల రవి, మైనం రత్నం తదితరులు పాల్గొన్నారు.

## వన్‌టౌన్ సిఐగా గంగాని సత్యనారాయణ

*నల్లగొండటౌన్ జూలై 22 ప్రభాతవార్త*



నల్లగొండ వన్‌టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా గంగాని సత్యనారాయణ శనివారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈయన మిర్యాలగూడ రూరల్, తిరుమలగిరిసాగర్, తిప్పర్తి ఎస్‌ఐగా విధులు నిర్వహిస్తూ సిఐగా ప్రమోషన్ పొంది నల్లగొండ వన్‌టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పని చేసిన సిఐ రౌతు గోపి జిల్లాకేంద్రంలో వీఆర్‌కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా నూతన సిఐ సత్య నారాయణ మాట్లాడుతూ పట్టణంలో శాంతి భద్రతలపరిరక్షణకు అందరు తోడ్పాటు అందించాలని కోరారు. బాధ్యతలు స్వీకరించిన సిఐకి ఎస్‌ఐలు లచ్చిరెడ్డి, సందీప్‌రెడ్డి, ఏఎస్‌ఐ ఎం.ఎం.రాజు, సిబ్బంది సుమన్ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

## పండ్లతోటల పెంపకానికి ప్రభుత్వ ప్రోత్సాహకం

### కట్టంగూర్ ఎంపిడిఓ పోరెండ్ల సునీత

*కట్టంగూర్, జూలై 22 ప్రభాతవార్త*



గ్రామీణ ఉపాధిహామీ, హార్టికల్చర్ ద్వారా పండ్ల తోటల పెంపకానికి ప్రభుత్వ ప్రోత్సాహకం అందజేస్తుందని ఎంపిడిఓ పోరెండ్ల సునీత వెల్లడించారు. ఈమేరకు కట్టంగూర్‌లో ఎంపిడిఓ వివరాలను వెల్లడిస్తూ దాదాపు 14 రకాలైన మామిడి, నిమ్మ, నారింజ, జీడిమామిడి, జామ, సీతాఫలం, సపోట, ఆయిల్ ఫామ్, నేరేడు, ఆపిల్‌బేర్, దానిమ్మ, మునగ, డ్రాగన్‌ఫ్రూట్, కొబ్బరి తదితర పండ్లతోటల పెంపానికి ప్రభుత్వం ప్రోత్సాహం అంద జేస్తుందన్నారు. ఇందుకు మండలంలోని ఐదు ఎకరాలలోపు అనువైన భూమి కలిగి, జాబ్ కార్డ్ ఉన్న ప్రతి షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, చిన్న, సన్న కారు రైతులంతా అర్హులేనన్నారు. అర్హులైన రైతులు తమ సమీప గ్రామపంచాయితీ కార్యదర్శిని గానీ, ఫీల్డ్ అసిసెంటన్ను, టెక్నికల్ అసిస్టెంట్, ఈసి, ఏపిఓ, వ్యవసాయ విస్తరణ అధికారిని గానీ, ఉద్యాన, పట్టు పరిశ్రమలశాఖ అధికారిని లేదా వ్యవసాయశాఖ ఎఓను గానీ, తనను గానీ, మండల పంచాయతీ అధికారిని గాని సంప్రదించాలన్నారు. అర్హులైన రైతులు రాయితీని పొందేందుకు ఈనెల చివరి వరకు అనగా జూలై 31వ తేదీ వరకు అవకాశం ఉందని, దీనిని రైతులు సద్వినియోగం చేసు కోవాల్సిందిగా ఎంపిడిఓ సునీత విజ్ఞప్తి చేశారు.

## నూతన ఓటర్ల నమోదుపై శిక్షణ

*డిండి, జూలై 22 ప్రభాతవార్త*



స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో 2వ ఎస్‌ఎస్‌ఆర్ 2023లో భాగంగా బూత్ లెవెల్ ఆఫీసర్లకు స్థానిక తహశీల్దార్ చంద్రశేఖర్ సమక్షంలో శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో నూతన ఓటర్ల నమోదు, ఓటర్ జాబితాలో సవరణలు, తొలగింపులు, అభ్యంతరాలకు సంబంధించిన విషయాలను, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు కొరకు నమోదు చేసుకోవాలని దానికి సంబంధించిన ఫారం ల పై మాస్టర్ ట్రైనర్లు గొడుగు శ్రీనివాస్, చాట్ల ఇద్దయ్య, రాజశేఖర్ వివరించారు. ఈకార్యక్రమమునకు స్థానిక ఆర్‌ఐలు గోపరాజు, శ్యామ్, ఎంఐఎస్ కోఆర్డినేటర్ గోర్ల సైదులు, మండల పరిధిలోని బిఎల్‌ఓలు, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

## డిండి ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా మార్చాలి

*డిండి, జూలై 22 ప్రభాతవార్త*



డిండి మండల కేంద్రంలో ఉన్న పిహెచ్‌సి కేంద్రాన్ని 100 పడగల ఆసుపత్రిగా ఏర్పాటు చేయాలని ఎఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎన్నమల్ల నవీన్ డిమాండ్ చేశారు. ఈమేరకు శనివారం ఆయన డిండిలో విలేకరులతో మాట్లాడుతూ హైదరాబాద్ శ్రీశైలం రహదారి 765ఉన్న డిండి మండలం నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని, అత్యవసర పరిస్థితుల్లో తగిన వైద్య సదుపాయాలు లేక మార్గం మధ్యలోనే ఎంతోమంది ప్రాణాలను విడుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నల్లగొండ, నాగర్ కర్నూలు జిల్లాలకు సరిహద్దులకు ఆనుకొని ఉన్న డిండి మండలం, గత కొన్ని సంవత్సరాలుగా వంద పడకల ఆస్పత్రి కావాలని ప్రమాదాల నుండి ప్రాణాలను కాపాడాలని ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకుపోయినప్పటికీ ఎలాంటి స్పందన లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే డిండి మండల కేంద్రానికి 100పడగల ఆసుపత్రిని కేటాయించాలని డిమాండ్ చేశారు. లేనిఎడల ఎఐవైఎఫ్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఉద్యమాలను చేపడుతామని హెచ్చరించారు.

## మైనార్టీల కోసం కృషి చేస్తున్న బిఆర్ఎస్‌ను బలోపేతం చేయాలి

చిట్యాల, జూలై 22 (ప్రభాతవార్త)

ముస్లిం మైనార్టీల కోసం ఏ ప్రభుత్వం చేపట్టని పలు సంక్షేమ పథకాలు చేపడుతున్న బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని బలపరచాలని మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి అన్నారు. పట్టణంలోని 20 మైనార్టీ కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాష్ట్రంలో కెసిఆర్ మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట వేశారని కొనియాడారు. వచ్చే ఎన్నికల్లో నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య గెలుపు కోసం కృషి చేయాలన్నారు. ఎండి ఇబ్రహీం, ఎండి నూర్‌పాషా, జహంగీర్, అక్బర్, ఇషాక్‌పాషా, జావిద్, ఎస్‌కె కాశిం, ఎస్‌కె అన్వర్, ఖాజా మియా, అబ్దుల్, జాఫర్ తదితరులు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, మెండె సైదులు, గుండె బోయిన సైదులు, పొన్నం లక్ష్మయ్య, జిట్ట చంద్రకాంత్, కోనేటి కృష్ణ, ఎండి జమీరుద్దీన్, బొందయ్య, ఎండి శుకూర్, సిలివేరు శేఖర్, దాసరి నరసింహ, రుద్రవరం యాదయ్య, కోమటిరెడ్డి అమరేందర్‌రెడ్డి, ఎండి ముబీన్, చిత్రగంటి ప్రవీణ్ పాల్గొన్నారు.





## ఎమ్మెల్యే చిరుమర్తిని కలిసిన పాల సంఘం చైర్‌పర్సన్ సరిత శివశంకర్

చిట్యాల రూరల్, జూలై 22 (ప్రభాతవార్త)

మండల పరిధిలోని ఆరెగూడెం గ్రామంలోని నల్లగొండ - రంగారెడ్డి పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార యూనియన్ మదర్ డెయిరీ చైర్‌పర్సన్‌గా ఆ గ్రామానికి చెందిన మురాల సరిత శివశంకర్ ఇటీవల ఎన్నికయ్యారు. ఈ మేరకు నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యను నార్కెట్ పల్లిలోని క్యాంపు కార్యాలయంలో ఆమె శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిరుమర్తి చైర్‌పర్సన్ దంపతులను శాలువాతో సన్మానించి మిఠాయి తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, గ్రామ ప్రజాప్రతినిధులు, నాయకులు, రైతులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు ఆరూరి స్వామి, గ్రామశాఖ అధ్యక్షుడు గుండె రమేష్, వార్డు సభ్యుడు సింది ఆంజనేయులు, కోఆప్షన్ సభ్యుడు కోమటిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, యువజన విభాగం మాజీ మండల అధ్యక్షుడు మోకిడి వినయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## మాజీ జెడ్పీటీసి పందిరి యాదమ్మ మృతికి పలువురి సంతాపం

నకిరేకల్, జూలై 22 (ప్రభాతవార్త :



నకిరేకల్ మాజీ జెడ్పీటీసి పందిరి యాదమ్మ అనారోగ్యంతో హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ మృతి చెందింది. శనివారం నకిరేకల్‌లో యాదమ్మ మృతదేహాన్ని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం, బిసి ఫైనాన్స్ కార్పోరేషన్ మాజీ చైర్మన్ పూజర్ల శంభయ్య, నకిరేకల్ మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, కాంగ్రెస్ నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి దైద రవీందర్, సిపిఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, టిడిపి నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి యాతాకుల అంజయ్యలు వేరువేరుగా సందర్శించి సంతాపం తెలిపి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో వివిధ పార్టీల నాయకులు మట్టిపల్లి వీరు, బొజ్జ చిన్నవెంకులు, రాచకొండ వెంకట్‌గౌడ్, వంటెపాక వెంకటేశ్వర్లు, వంటెపాక కృష్ణ, నకిరేకంటి ఏసుపాదం, గార్ల పాటి రవీందర్‌రెడ్డి, పన్నాల రాఘవరెడ్డి, లింగాల వెంకన్న, బ్రహ్మదేవర రమేష్, వంటెపాక అంబేద్కర్, యూసుఫ్, పందిరి సతీష్, దొమ్మాటి సైదులు తదితరులు ఉన్నారు.

## భాధిత కుటుంబానికి బియ్యం, నగదు అందజేత


చిట్యాల రూరల్, జూలై 22 (ప్రభాతవార్త



మండల పరిధిలోని వెలిమినేడు గ్రామంలోని 9వ వార్డుకు చెందిన మహ్మద్ ఆసిఫ్ శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందారు. శనివారం బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకురాలు అంతటి పారిజాత నర్సింహగౌడ్ మృతుని నివాసానికి వెళ్లి ఆసిఫ్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి, సంతాపాన్ని తెలిపారు. మృతుని కుటుంబానికి 25 కిలోల బియ్యంతో పాటు రూ. 5 వేల నగదును ఆర్థిక సాయంగా అందజేశారు. ఆమె వెంట ఆ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు కాటం సత్తయ్య, పిఎసిఎస్ డైరెక్టర్ ఏనుగు రఘుమారెడ్డి, పాల సంఘం డైరెక్టర్లు మారగోని యాదయ్య, కర్నాటి మల్లారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ సుధాకర్‌రెడ్డి, నాయకులు శంకర్‌రెడ్డి, అంజిరెడ్డి, ఉంగరాల పటేల్, నర్సింగ్ జంగారెడ్డి, అంశల శ్రవణ్‌కుమార్, గోలి నరేష్, తాటికొండ సైదులు, మాస రమేష్, కంచుకొమ్ముల శివ, గుండెపూరి చంద్రయ్య, వట్టిపల్లి మల్లేష్, బైకాని స్వామి తదితరులు పాల్గొన్నారు.

## నివాళులు అర్పించిన ఎమ్మెల్యే చిరుమర్తి

నార్కట్‌పల్లి, జూలై 22 (ప్రభాతవార్త



నార్కట్‌పల్లి పట్టణ కేంద్రానికి చెందిన సీనియర్ పాత్రికేయులు దేవరశెట్టి నారాయణ రాజేందర్‌ల మాతృమూర్తి తొలిదశ తెలంగాణ ఉద్యమకారుడు దేవరశెట్టి మధుసూదన్ భార్య దేవరశెట్టి శారదాంబ అనారోగ్యంతో మృతి చెందినారు. ఆమె దశదిన కర్మ కార్యక్రమానికి స్థానిక శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య హాజరయి శారదాంబ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. తెలంగాణ సాధన ఉద్యమంలో సేవలందించిన కుటుంబం చేస్తున్న సేవా కార్యక్రమాలను ఆయన కొనియాడారు. కార్యక్రమంలో ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు దోసపాటి విష్ణుమూర్తి, ఎంపిటిసి పుల్లెంల ముత్తయ్య, వసునూరి శ్రీనివాస్, బాశెట్టి శ్రీనివాస్, కందగట్ల శ్రీనివాస్, బందారు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయితీ కార్మికుల సమ్మెకు యువనేత చల్లా తేజ సంపూర్ణ మద్ధతు

వేములపల్లి, జూలై 22 (ప్రభాతవార్త



తమ సమస్యల సాధన కోసం గ్రామపంచాయితీ కార్మికులు చేపడుతున్న నిరాహార దీక్షలకు కాంగ్రెస్ పార్టీ యువనాయకులు చల్లా తేజ మద్దతు తెలిపారు. శనివారం వేములపల్లి మండల కేంద్రంలో చేపడుతున్న నిరాహార దీక్షకు చల్లా తేజ మద్దతు తెలియజేశారు. గ్రామపంచాయితీ కార్మికులకు నగదు ఆర్థిక సహాయం తెలియజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా కార్మికులు సమ్మెచేస్తున్నప్పటికీ ముఖ్యమంత్రి కెసిఆర్‌కి చీమకుట్టినట్లులేదని, కార్మికులను పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాలను కలుపుకొని కార్మికులకు మద్దతు తెలుపుతున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో కార్మికులకు అవసరమైన సహాయ సహకారాలు అందజేస్తామన్నారు. తమ సమస్యలను తెలుసుకొని నిరవధిక సమ్మెకు మద్దతుగా నిలిచి ఆర్థిక సహాయం చేసి ఆపన్నహస్తం అందించిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు చల్లతేజకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## భాదిత కుటుంబానికి ప్రసన్నరాజ్ ఆర్థిక చేయూత

రామన్నపేట, జూలై 22 (ప్రభాతవార్త



రామన్నపేట మండలం జనంపల్లి గ్రామానికి చెందిన పంచాయితీ కార్మికుడు వాటర్‌మెన్ గట్టు నర్సింహ మాతృమూర్తి గట్టు యాదమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ నల్లగాటి ప్రసన్నరాజ్ శనివారం మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. మృతురాలి కుమారుడు నర్సింహను పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపారు. అనంతరం మృతురాలి కుటుంబానికి నగదును ఆర్థిక సాయంగా అందజేశారు. ఆయన వెంట మండల నాయకులు గురుకు శివ, వార్డు సభ్యులు వంగాల ఉపేందర్, నాయకులు గట్టు మల్లయ్య, శేఖర్, రవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రాంతీయ శిక్షణా తరగతులను జయప్రదం చేయండి

నార్కట్‌పల్లి, జూలై 22 (ప్రభాతవార్త





మండలంలోని యలారెడ్డిగూడెం గ్రామంలో ఆదివారం జరుగనున్న నియోజకవర్గ స్థాయి ప్రాంతీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని వైస్ ఎంపిపి కల్లూరి యాదగిరి, మండల కార్యదర్శి చెరుకు పెద్దులు పిలుపునిచ్చారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ చిట్యాల, నార్కట్‌పల్లి, కట్టంగూరు మండలాల ప్రాంతీయ పార్టీ క్లాసులకు మండల కార్యదర్శులు, మండల కమిటి సభ్యులు, పార్టీ సభ్యులు, ప్రజా సంఘాల బాధ్యులు పాల్గొనాలని, ఈ శిక్షణా తరగతులు భావి తరాల ఉద్యమాలకు ఉపయోగపడతాయని అన్నారు. శిక్షణ తరగతులకు రాష్ట్ర నాయకులు పాల్గొని బోధిస్తారని అన్నారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల సభ్యులు దండు రవి, శాఖ కార్యదర్శి దండు నాగరాజు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ సభ్యులు దండు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం

నార్కట్‌పల్లి, జూలై 22 (ప్రభాతవార్త

నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలో రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్న నేపథ్యంలో చెట్లను తొలగించనందున ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయము కలుగుతుందని, వినియోగదారులు సహకరించాలని మండల విద్యుత్ శాఖ ఏఈ కే.చంద్రశేఖర్ రావు తెలిపారు.

# నాలుగున్నర ఎకరాలకే ఆగిన రైతు బంధు

- పెట్టుబడిసాయం లేక అవస్థలు పాలవుతున్న అన్నదాతలు
- యాదాద్రి జిల్లాలో నిలిచిన రూ.112 కోట్లు నిధులు






**గుండాల, ప్రభాతవార్త :** రైతులకు కావాల్సిన పెట్టుబడి సాయం అందించాలనే మహోన్నత లక్ష్యంతో ప్రభుత్వం అందిస్తున్న రైతు బంధు సాయం నాలుగున్నర ఎకరాలకే ఆగిపోయింది. వాస్తవంగా జూన్ 26న ప్రారంభమైన రైతు బంధు పెట్టుబడి సహాయం జమ కావాల్సి ఉంది. వాస్తవంగా సీజన్ ప్రారంభమై రెండు మాసాలు గడుస్తున్నా అటు బ్యాంకులో అప్పులు దొరకగా, ఇటు దొరికిన చోటల్లా అప్పు సప్పు చేసి వ్యవసాయ సేద్యానికి శ్రీకారం చుట్టినా కనీసం పెట్టుబడికి రైతు బంధు సాయం అందుతుందన్న ధీమాలో అన్నదాతలు ఉన్నారు. వాస్తవంగా జిల్లాలో రూ.2.58లక్షల రైతులకు రైతు బంధు సాయం కింద రూ.304కోట్లు, రైతు బంధు కింద రైతుల ఖాతాలో జమ కావాల్సి ఉంది. ప్రస్తుతం సుమారుగా రూ.100కోట్లు మాత్రమే రైతు బంధు సాయం కింద రైతుల ఖాతాలో జమ అయ్యినట్లు తెలుస్తుంది. రైతు బందు సాయం అందక వ్యవసాయ రైతాంగం దిక్కు తోచని సుడిగుండంలో కొట్టుమిట్టాడుతున్నారు. ఇదిలా ఉంటే ఈ సీజన్‌లో సుమారు రూ.1300 కోట్లు పెట్టుబడి సాయం ఉమ్మడి జిల్లా రైతులకు చెందనున్నాయని అదికారులు అంచనా వేశారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో 2,66,881 మంది రైతులకు రూ.304.73 కోట్లు రైతులకు పెట్టుబడి సాయంగా నగదు జమ కావాల్సి ఉంది. ఇందులో ఇప్పటి వరకు కేవలం రూ.192.88 కోట్లు మాత్రమే రైతుల ఖాతాల్లో జమ అయ్యాయి. పట్టాదారు పాసుపుస్తకం ఉన్న ప్రతీ రైతుకు వరకు వానాకాలం సీజన్‌లో పెట్టుబడి సాయం అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. గత సీజన్ కంటే అదనంగా ఈ సారి మరింత ఎక్కువ మందికి రైతు బంధు పథకం లబ్ధి చేకూరే అవకాశాలు ఉన్నప్పటికి నేటికి నాలుగున్నర ఎకరాల భూమి ఉన్న రైతులకు రైతు బంధు సాయం పరిమితమైనట్లు తెలుస్తుంది. గుండాల మండలంలో ఇప్పటి వరకు 12,422 మంది రైతుల ఖాతాల్లో సుమారుగా రూ.11.51కోట్లు జమ అయ్యాయి. మరో 1960 మంది రైతులకు గాను సుమారుగా రూ.5.14 కోట్లు నిధులు రైతుల ఖాతాలో జమ కావాల్సి ఉంది. ఇప్పటికైనా సంబందిత అధికారులు స్పందించి సకాలంలో పెండింగ్ రైతు బంధు నిధులను రైతుల ఖాతాల్లో జమ చేసి బ్యాంకుల నుండి ఇటువంటి గొర్రెల ఏర్పాటు కాకుండా బ్యాంకులకు స్పష్టమైన మార్గదర్శకాలను ఏ మేరకు జారీ చేస్తారో వేచి చూడాల్సిందే.

# సమస్యల వలయంలో.. వసతిగృహం

## వార్త కథనంపై స్పందన

- స్పందించిన ఎంపిపి, ఏబిసిడివో, ఎంపిడివో, సూపరిండెంట్
- వార్డెన్‌పై మండిపడ్డ ఎంపిపి, ఎంపిడివో





**మునుగోడు జూలై 22 ప్రభాతవార్త:** మండలపరిధిలోని బిసి బాలికల వసతిగృహాన్ని శుక్రవారం ప్రభాతవార్త పరిశీలించి సమస్యల వలయంలో .. వసతిగృహం అనే ప్రత్యేక కథనం రాయడం జరిగింది. శనివారం ఈ ప్రత్యేక కథనంపై మండల ఎంపిపి కర్నాటి స్వామియాదవ్, అడిషనల్ బిసిడివో కృష్ణవేణి, ఎంపిడివో భాస్కర్, సూపరిండెంట్ విజయభాస్కర్ స్పందించారు. ఈ మేరకు వసతిగృహంలో అధ్వాన్నంగా ఉన్న మరుగుదొడ్లు, కంపు కొడుతున్న బాత్‌రూంలు, నాచుతో కూడిన వాటర్ ట్యాంక్, పాడైపోయిన సిసి కెమెరాలు, సోలార్‌సిస్టమ్, వివిధ రకాల సమస్యలను పరిశీలించడం జరిగింది. వసతిగృహ వార్డెన్ ఉషారాణిని పది రోజుల్లో సమస్య పరిష్కారం చూపాలని కోరారు. లేని ఎడల జిల్లా ఉన్నతాధికారులకు ఇక 2డి సమస్యలపై నివేదిక అందజేస్తామని హెచ్చరించారు. అలాగే విద్యార్థులను అడిగి వారి సమస్యలను అడగ్గా వంటలు బాగా చేయరని, అన్నంలో రాళ్లు వస్తాయని, వర్కర్లు బూతులు తిడతారని తెలపడంతో ఒక్కసారిగా వార్డెన్‌పై ఎంపిపి, ఎంపిడివో మండిపడ్డారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని హెచ్చరించారు. వసతిగృహ జిల్లా అధికారులు నిధులు మంజూరు చేసి మరమ్మతులు జరిపించాలని ఎంపిపి కర్నాటి స్వామియాదవ్ డిమాండ్ చేశారు. అవసరమైతే వసతిగృహంలోని సమస్యల పరిష్కారం కోసం మండల పరిషత్ నుండి నిధులు మంజూరు చేస్తామని తెలిపారు.

# భూనిర్వాసితులకు చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే రవీంద్రకుమార్

**దేవరకొండ,22జులై,ప్రభాతవార్త:** డిండి మండలం తవక్లాపూర్‌లో కెనాల్ కింద ముంపునకు గురైన తవక్లాపూర్ గ్రామ రైతులకు శనివారం పట్టణంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 21మందికి రూ.80లక్షల విలువగల చెక్కులను ఎమ్మెల్యే రవీంద్రకుమార్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముంపునకు గురైన రైతు కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు .నియోజకవర్గంలో ప్రతి ఎకరాకు సాగు, తాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మాధవరం సునీత జనార్ధన్ రావు, రైతుబంధు అధ్యక్షులు రాజినేని వెంకటేశ్వర్ రావు, మాజి మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ పేర్వాల జంగారెడ్డి, యువజన విభాగం అధ్యక్షుడు మాల్‌రెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి, భగవంత్ రావు, బొడ్డుపల్లి కృష్ణ, జెపాల్, తహసీల్దార్ పాల్గొన్నారు.



# ప్రధానమంత్రి మోడీ వెంటనే రాజీనామా చేయాలి

- మణిపూర్ ఘటన ప్రపంచం ముందు భారతదేశం తలదించుకునే గా ఉన్నది
- తల్లమల్ల హసేన్‌మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మణిపూర్



**సూర్యాపేట, జనవరి 22,ప్రభాతవార్త:** రాష్ట్రంలో గిరిజన తెగల పైన గత కొన్ని నెలలుగా జరుగుతున్న హింసాత్మక సంఘటనలను వ్యతిరేకిస్తూ ఈరోజు సూర్యపేట జిల్లా కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం రైతు బజార్ వద్ద ప్రజాస్వామిక ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర కమిటీ అధ్యక్షులు న్యాయవాది తల్లమల్ల హసేన్ మాట్లాడుతూ మణిపూర్ రాష్ట్రంలో కుకీ తెగకు చెందిన ఆదివాసీ మహిళలను ముగ్గురిని నగ్నంగా ఊరేగించి సామూహిక లైంగిక దాడి , చేయడం ప్రపంచంలో మన భారతదేశం తలదించుకునేలా ఉన్నదని, మన భారత మాతకు తీవ్ర అవమానం జరిగిందని, వెంటనే మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు తన ప్రధానమంత్రి పదవికి రాజీనామా చేయాలని ప్రజాస్వామ్యవాదులందరూ తీవ్రంగా ఖండించాలని కోరినారు.. కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి , ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోడ శ్రీరాములు మాదిగ తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వసంత సత్యనారాయణ పిల్లే మాట్లాడుతూ , స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు గడిచిన తర్వాత కూడా ఈ దేశంలో బడుగు బలహీన వర్గాలను కులాల పేరుతో, మతాల పేరుతో, వర్గాల పేరుతో ప్రతినిత్యం ఏదో ఒకచోట దౌర్జన్యాలు, హత్యలు, మానభంగాలు జరగడం చాలా విచారకరమని, ఈ దుర్ఘటన పై ప్రజాస్వామ్యవాదులు, రాజకీయ పార్టీలు , ప్రజా సంఘాలు , మహిళా సంఘాలు, విద్యార్థి, యువజన సంఘాలు తీవ్రంగా ఖండిస్తూ నిరసన కార్యక్రమాలు చేపట్టాలని కోరినారు. టిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి నాతి సవేంద్ర కుమార్ , అవాజ్ సంస్థ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ బాధ్యులను కఠినంగా శిక్షించాలని, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ స్ కేసు నమోదు చేయాలని, ఈ సంఘటనపై హైకోర్టు న్యాయమూర్తిచే జ్యుడీషియల్ ఎంక్వయిరీ జరిపించాలని, మానభంగాలకు, హత్యలకు గురి అయిన కుటుంబాలకు కోటి రూపాయల చొప్పున ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, ఇల్లు కోల్పోయిన బాధితులకు ప్రభుత్వమే ఇండ్లకు నిర్మించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రధాన ప్రతిపక్ష పార్టీ నాయకులు, గౌరవ పార్లమెంటు సభ్యులు మణిపూర్ రాష్ట్రంలో పర్యటించాలని నిజా నిజాలను నిగ్గు తెలిసి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని రాజ్యాంగ హక్కులను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకున్న విధంగా కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి దాసరి దేవయ్య, ఎమ్మార్పీఎస్ సూర్యాపేట నియోజకవర్గ ఇన్చార్జ్ పుట్టల మల్లేశం మాదిగ, మాల మహానాడు సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి గాజుల నరసయ్య, మాల మహానాడు రాష్ట్ర కమిటీ సభ్యులు కాసిమల్లవెంకట నరసయ్య, సీనియర్ న్యాయవాదులు గుంటూరు మధు , బోల్లెద్దు వెంకటరత్నం, కోక రంజిత్ కుమార్, డివైఎఫ్ఐ జిల్లా నాయకులు జై నరసింహ రావు , మాల మహానాడు ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎడ్ల ముక్కంటి, మాల మహానాడు సూర్యాపేట అసెంబ్లీ నియోజకవర్గం అధ్యక్షులు అఖిల్ , మాల మహానాడు సూర్యాపేట జిల్లా యువత అధ్యక్షులు ఎడ్ల కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు

# ఎల్రకానిక్ ఓటింగ్ యంత్రాలపై విస్తృత స్థాయి ప్రచారం

**భువనగిరి ప్రభాతవార్త:** రానున్న సాధారణ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని అర్హులైన ఓటర్లు ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ల ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా జిల్లాలోని భువనగిరి, ఆలేరు అసెంబ్లీ నియోజకవర్గాలలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు, వివి ప్యాట్లపై సంచార ప్రదర్శన రథాల ద్వారా విస్తృత స్థాయి ప్రచార కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా శనివారం భువనగిరి మండలం హనుమాపూర్, తాజ్‌పూర్, అనంతారం గ్రామాలలో సంచార ప్రదర్శన రథం ద్వారా ఓటు హక్కు ఆవశ్యకతను వివరిస్తూ, పోలింగ్ ప్రక్రియపై అవగాహన కల్పిస్తూ ప్రజలతో నమూనా ఓటు వేసే పోలింగ్ ప్రక్రియను నిర్వహించారు.



## మాగ్రామంలో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇండ్లు మాకే కేటాయించాలి



**చింతపల్లి, 22జులై, ప్రభాతవార్త:**
మాగ్రామంలో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇండ్లు మా గ్రామస్తులకే చెందాలని వేరే గ్రామాల వారికి మా గ్రామంలో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇండ్లు ఇవ్వడం విచారకరమని అనాజిపురం గ్రామస్తులు ఆవేధన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిరుపేదల కల నెరవేర్చడం కోసం ఏర్పాటు చేసిన డబుల్ బెడ్రూం ఇండ్లకోసం నిరుపేదలైన ఇండ్లు లేనివారు ఎదురు చూస్తున్నారు ఎప్పుడెప్పుడు తమకు అందుతాయా అని నిరీక్షిస్తున్న సమయంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. లాటరీ ద్వారా లబ్దిదారులను ఎంపిక చేసి వారికి ఇళ్లను కేటాయించి ఇచ్చారు. అయితే అనాజిపురం గ్రామంలో 25 డబుల్ బెడ్రూం ఇండ్లు నిర్మించగా, ఇళ్లు లేని నిరుపేద కుటుంబాలు ఆ గ్రామంలో 30కుటుంబాలను లబ్దిదారులుగా గుర్తించి మా గ్రామస్తులకే కేటాయించాలన్నారు. వేరే గ్రామస్తులను కలిపి డ్రా తీసి లబ్దిదారులకు ఇళ్లు కేటాయిస్తామనడంతో అనాజిపురం గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు 1886లో బద్దు చౌహాన్ ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో 32 ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. ఇప్పటికే అదే ఇళ్లలో తాము నివసిస్తున్నామని, ఇప్పుడు అవి శిథిలావస్థలో ఉండి, వర్షాకాలం వస్తే కడు దయనీయంగా ఉన్న ఈ ఇళ్లలోనే నివసిస్తూ ఇబ్బంది పడుతున్నామని, మా గ్రామస్తులకే ఇండ్లను కేటాయించి న్యాయం చేయాలని కోరారు. అదేవిదంగా గ్రామంలోబిసిలకు ఒక్క ఇంటిని కూడా కేటాయించకపోవడం బాదాకరమన్నారు. వేరే గ్రామంలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు వ్యక్తులను లబ్దిదారులుగా గుఇర్తంచారని అన్నారు. ఇట్టి సమస్యపై పన: విచారణ చేసి నిజమైన లబ్దిదారులను గుర్తించి అర్హులైలకు మాత్రమే ఇళ్లను అందజేయాలని చింతపల్లి మండల తహసీల్దార్‌కు, ఆర్‌డివోకు వినతి పత్రం అందజేశామన్నారు. అధికారులు స్పందించి మరోసారి సర్వే నిర్వహించి నిజమైన లబ్దిదారులను గుర్తించి వారికే ఇండ్లు అందజేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## రెక్కి భంగం చేసి, చౌక చాఖ్యంగా నిందితులను పట్టుకున్న పోలీసులు.

### రెండు కత్తులు, ఒక డమ్మీ పిస్టల్ ను స్వాధీనం. ముద్దాయిలను రిమాండ్ కు తరలింపు.

**సూర్యాపేట, జనవరి 22, ప్రభాతవార్త:**
సూర్యాపేటపట్టణం లో పెట్రోలింగ్ నిర్వహించుచుండగా యస్ ఐఐ యాకూబ్ తో క్రైమ్ సిబ్బంది జి. కృష్ణయ్య, జి కరుణాకర్, సైదులు అందాజ మద్యాహ్నం 2 గంటల ప్రాంతంలో ఖమ్మంకాస్ రోడ్డు వద్ద ముగ్గురు వ్యక్తులు అనుమనస్పదంగా కనిపించడం తో పెట్రోలింగ్ లోవారు వారిని పట్టుకొని తనిఖీ చేయగా వారి వద్ద సంచి లో రెండు కత్తులు, ఒక డమ్మీ పిస్టల్ఉండటంతో వారిని విచారించగా వారి పేర్లు 1) బానోత్ రాజేష్. 2) వంగూరి కోటయ్య మరియు 31నందిపాటి మదు అని, వారు ముగ్గురు గతం లో అనగా మార్చి 2023 సంవత్సరంలోహుజూర్నగర్ జైల్లో పరిచయం అయినారు. బానోత్ రాజేష్ కు సూర్యాపేట ముత్తూట్ ఫైనాన్స్‌లో పని చేసే యాశమల్ల శరీన్ కి వ్యక్తిగత పగలు ఉన్నాయి అని అతను తన ప్రేమకు అడ్డువిడుతున్నాడు అని, అతనిని ఎలాగైనా అడ్డు తొలగించాలని వంగూరి కోటయ్య, నాందిపాటి మదు। లను కోరగా దానికి అంగీకరించగా, వారికి మొత్తం రూ.2.50,000/- ఒప్పుకుని అడ్వాన్స్ గారూ.50,000/-లు యిచ్చినాడు. తేదీ: 15-07-2023 రోజు బానోత్ రాజేష్ వంగూరి కోటయ్యనాందిపాటి లకు శరీన్ని పని చేసి హోండా పోరూం ని చూసుకొని రెక్కి నిర్వహించుకొనివెళ్ళినారు. ఈ రోజు సాయంత్రం యాశమల్ల ముత్తూట్ ఫైనాన్స్ నుండి బయటకు వచ్చినప్పుడుచంపాలని నిర్ణయించుకొని సూర్యాపేట కు రాగా వారిని పట్టుబడి చేయడం జరిగినది. వారి వద్దరెండు కత్తులు మరియు ఒక డమ్మీ పిస్టల్ ను స్వాధీనం చేయనైనది అరెస్ట్ చేసిన. ముద్దాయిలను రిమాండ్ కు తరలించబడును. ఈ హత్యయత్నం కేసును ఛేదించటంలో చాకచక్యత ప్రదర్శించిన సూర్యాపేట పట్టణఎనిబ్బఇబిస్పీ జి. రాజశేఖర్, ఠీఎ యస్. కె. యాకూబ్, మరియు హెడ్ కానిస్టేబుల్ లుకరుణాకర్, కృష్ణ, వీరయ్య కానిస్టేబుళ్లు సైదులు, ఆనంద్, బజార్, మధు లను సూర్యాపేటఆశీఖ పి. నాగభూషణం గారు శీఖ. రాజేంద్రప్రసాద్ గారు ఈ సందర్భంగా అభినందించడంజరిగినది. ఇట్టి కేసులను ఛేదించిన సిబ్బందికి శీఖ గారు రివార్డ్స్ ప్రకటించినారు.



## పోలీస్ సిబ్బందికి రివార్డులు అందజేసిన ఎస్పీ



**ప్రభాతవార్త, సూర్యాపేట**
పలు రకాలైన 33 నేరాల్లో నేరస్తులకు జైలు శిక్ష అమలు కావడంలో కోర్టులతో అనుసంధానంగా పనిచేసిన 11 మంది కోర్టు డ్యూటీ పోలీస్ సిబ్బందికి జిల్లా పోలీస్ కార్యాలయంలో శనివారం ఎస్పీ రాజేంద్రప్రసాద్ రివార్డులను అందజేశారు. ఎప్పటికప్పుడు కోర్టుల్లో న్యాయాధికారులు, న్యాయవాదులతో అనుసంధానంగా పనిచేస్తూ సకాలంలో భాదితులు, సాక్ష్యులను ప్రవేశపెట్టడం, నోటీసులు, వారెంట్స్, సమన్లు అందజేయడంలో మంచిగా పనిచేసిన కోర్టు డ్యూటీ సిబ్బందిని ఈ సందర్భంగా ఎస్పీ అభినందించారు. మూడు కేసుల్లో జీవిత ఖైదు, మరో మూడు కేసుల్లో 20 సంవత్సరాల జైలు శిక్ష, ఐదు కేసుల్లో 10 సంవత్సరాలు, 8 కేసుల్లో 2-3 సంవత్సరాల జైలు శిక్షలు అమలయ్యాయి. కోర్టు డ్యూటీ పని విభాగంలో రాష్ట్రంలో జిల్లా పోలీస్ శాఖ ప్రతిభ కనబర్చిందని ఎస్పీ తెలిపారు. ప్రతి ఒక్కరు చట్టానికి లోబడి భాద్యతగా నడుచుకోవాలన్నారు. రివార్డులు అందుకున్న వారిలో మునగాల స్టేషన్ హెడ్‌కానిస్టేబుల్ లక్ష్మీనారాయణ, సూర్యాపేట పట్టణ కోర్టు డ్యూటీ కానిస్టేబుల్ ప్రతాప్, పెన్‌పహాడ్ స్టేషన్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు, తిరుమలగిరి స్టేషన్ కానిస్టేబుల్ ప్రవీణ్‌కుమార్, కోదాడ టౌన్ స్టేషన్ కానిస్టేబుళ్ల సతీష్, శ్రీను, మోతె స్టేషన్ కానిస్టేబుల్ నాగరాజు, నేరేడుచర్ల స్టేషన్ కానిస్టేబుల్ రవీందర్ రివార్డులను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీలు నాగభూషణం, ప్రకాష్, రవి, శ్రీనివాస్, డిసిఆర్‌బి ఇన్‌స్పెక్టర్ రాజేష్, సిఐలు రాజశేఖర్, అశోక్‌రెడ్డి, శివశంకర్, మురారి, రామలింగారెడ్డి, రాము, రామకృష్ణారెడ్డి, ఆర్ఐ శ్రీనివాస్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడు యాదయ్య కుటుంబానికి అండగా నిలిచిన బీర్ల ఫౌండేషన్

**ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:**
మండల కేంద్రంలో నిరుపేద కుటుంబానికి చెందిన ఆలేటి యాదయ్య గౌడ్(80) వృద్ధాప్యంతో శుక్రవారం సాయంత్రం మృతి చెందగా విషయం తెలుసుకున్న స్థానిక సర్పంచ్ జన్నాయికోడే నగేష్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి మృతుని స్వగృహంలో భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ ఆలేరు నియోజకవరన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బీర్ల ఐలయ్య సహకారంతో రూ.5వేలను మృతుడి కుమారుడు ఆలేటి నర్సింహా చేతులకు అందించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం, వార్డు సభ్యులు లోడి నాగమ్మ, గౌడ సంఘం అధ్యక్షులు పంజాల నర్సయ్య గౌడ్, నాయకులు గుండెగాని ఐలయ్య గౌడ్, చెరుకు శ్రీనివాస్, గుండేగాని సత్తయ్య గౌడ్, కప్పె సత్తయ్య, యెలగందుల సైదులు, వీరసరపు నరహరి, మజ్జిగ రవీందర్, యెలగందుల స్వామి, యెలగందులు నగేష్, లోడి రాజు, కోరే యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## దాశరధి కృష్ణమాచార్య జీవితం నేటి యువతకు స్ఫూర్తిదాయకం



**హాలియా, ప్రభాతవార్త. జూలై 22:**
మహా కవి దాశరధి కృష్ణమాచార్య జీవితం నేటి యువతకు స్ఫూర్తిదాయకమని పీఆర్‌టీయు టీఎస్ రాష్ట్ర అసొసియేషన్ అధ్యక్షులు, ఉపాధ్యాక్షులు నెమలి వెంకట్‌రెడ్డి, మందా సైదులురావుగౌతవ్‌లు అన్నారు. శనివారం హాలియాలోని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద కృష్ణమాచర్య 99వ జయంతిని గనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అయన చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ దాశరధి నిజాం నిరంకుశ పాలకులకు వ్యతిరేకంగా జాగీర్దారులకు వ్యతిరేకంగా పోరాడి జైలుకు వెళ్లిన పోరాట యోధుడు అని, నాటి ప్రజల నికృష్ట జీవన విధానాలను కవితల ద్వారా ఎలుగెత్తి చాటిన మహోన్నత కవి అని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమానికి ప్రేరణ ఇచ్చిన ప్రజల గొంతుక అని అయన నేటి యువతానికి స్ఫూర్తిదాయకమన్నారు. కార్యక్రమంలో పీఆర్‌టీయు టీఎస్ నాయకులు దాసా శ్రీనివాస్, జైపాల్‌రెడ్డి, దేపావత్ బాలునాయక్, షేక్ జలీల్, మక్బూల్, ఇండ్ల అంజిబాబు, చిట్టిపోలు సురేందర్, భీమా, రమావత్‌న ఖగేందర్, అమర్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## నాటిన ప్రతి మొక్కను సంరక్షణ చర్యలు చేపట్టాలి:ఎంపిడివో మోహన్‌రెడ్డి



**పెద్దఅడిశర్లపల్లి, జూలై22, ప్రభాతవార్త:**
హరితహారం కార్యక్రమంలో నాటిన ప్రతి మొక్కకు వెంటనే సంరక్షణ చర్యలు చేపట్టాలని ఎంపిడివో మోహన్‌రెడ్డి, ఎపివో శ్రీనివాస్ అన్నారు. 9వ విడత హరితహారం కార్యక్రమంలో భాగంగా శనివారం నాడు మండల కేంద్రంలోని పిఏపల్లి నుండి మూనావత్‌తండా రోడ్డుకు ఇరువైపుల మొక్కలను నాటే కార్యక్రమంలో వారు పాల్గొని మొక్కలను నాటినారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న హరితహారం కార్యక్రమంలో మండలంలోని ప్రతి ఒక పౌరుడు, ప్రజలు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొని హరితహారం కార్యక్రమన్ని విజయవంతం చేయాలని కోరారు, ప్రతి ఒక్కరు హరితహారంలో భాగస్వాములైన అయినప్పుడే మన మండల లక్ష్యాన్ని చేధించడానికి అవకాశం ఉంటుందని వారు అన్నారు, మండలంలోని అన్ని గ్రామాల్లో నాటిన ప్రతి మొక్కకు సంరక్షణ చర్యలు చేపట్టాలని వారు అన్నారు, ఈ కార్యక్రమంలో ఎపివో శ్రీనివాస్, టిఏ కృష్ణయ్య, పంచాయతీ కార్యదర్శి శ్రావణ్, ఫీల్డ్ అసిస్టెంట్ నాగేష్ ఉపాధీ హామి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## దోనిపాముల సర్పంచ్ సస్పెండ్

**చండూరు రూరల్, 22జులై, ప్రభాతవార్త:**
చండూరు మండల పరిధిలోని దోనిపాముల గ్రామ సర్పంచ్ తిప్పర్తి దేవేందర్‌ను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. గ్రామంలో బృహత్ పల్లె ప్రకృతి వనంలో చెట్లను నరికివేసి భూమిన తన స్వంత వ్యవసాయ భూమిలోకి పోవడానికి బాటను ఏర్పాటు చేశారని గ్రామస్తులు కలెక్టర్‌కు కొద్ది రోజుల క్రితం ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుపై విచారణ జరిపిన జిల్లా ఉన్నతాధికారులు అనంతరం ఆయనను సస్పెండ్ చేశారు. ఉప సర్పంచ్ జి. సైదమ్మకు గ్రామ పంచాయితీ బాధ్యతలు ఇస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.

# అసంపూర్తిగా మిగిలిన అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

## -కాంగ్రెస్ ఫ్లోర్‌లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్‌ఆర్)

మిర్యాలగూడ క్రైం, జూలై 22 (ప్రభాతవార్త)

నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మిర్యాలగూడ మున్సిపాలిటీ కమిషనర్ పూర్ణచందర్‌రావును శనివారం మిర్యాలగూడ కాంగ్రెస్‌ఫ్లోర్‌లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్‌ఆర్) ఆధ్వర్యంలో కలిశారు. అయనకు తులసి మొక్కను బహుకరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కాంగ్రెస్ వార్డుల్లో అసంపూర్తిగా మిగిలి ఉన్న అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలి కమిషనర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. సిసి రోడ్లు, డ్రైనేజీ కాల్వలు, బ్రిడ్జిల నిర్మాణ అభివృద్ధి పనులు ప్రారంభించిన గుత్తేదారులు నెలల తరబడిగా పనులు సాగతీస్తున్నట్లు తెలిశారు. ప్రజలకు కలుగుతున్న అసౌకర్యం దృష్టిలో ఉంచి త్వరితగతిన పనులు పూర్తి చేసేలా చర్యలు



తీసుకోవాలని కాంగ్రెస్‌ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి కమిషనర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి చిలుకూరి బాలు, కౌన్సిలర్లు దేశిడి శేఖర్‌రెడ్డి, యాదగిరిరెడ్డి, రామకృష్ణ, జానీ, రవినాయక్, రుణాల్‌రెడ్డి, జలందర్‌రెడ్డి, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్‌ఎస్‌లో పలువురు చేరికలు

మిర్యాలగూడ క్రైం, జూలై 22 (ప్రభాతవార్త)

బిఆర్ఎస్ అధికారంలోకి రావడం ద్వారానే అభివృద్ధి జరుగుతుందని మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. శనివారం బిఆర్టీయూ పట్టణ అధ్యక్షుడు మహ్మద్, జిల్లా అధ్యక్షుడు వాజిద్‌ల సమక్షంలో పలువురు ఆటో కార్మికులు బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకోగా వారికి పార్టీ కండువాలు కప్పి ఎమ్మెల్యే ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కృష్ణ, సొహెల్, ఇమ్రాన్, నాగేందర్, భాషా తదితరులు పాల్గొన్నారు. డాడిస్‌యాప్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యేడాడిస్ యాప్‌లో వాహనపత్రాలు సిద్ధంగా ఉండడం వాహనదారులకు ఉపయుక్తమని మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. శనివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో డాడిస్ రోడ్ యాప్ ఆవిష్కరించగా దాని



నిర్వాహకులు మాట్లాడుతూ యాప్ అనుసంధానం ద్వారా డ్రైవింగ్ చేసే వారి వాహన పత్రాలు వెంట ఉంచాల్సిన అవసరం ఉండదని, క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే వాహన పత్రాలన్నీ డిస్ప్లే కావడంతో పాటు భీమా, రెన్యూవల్ వివరాలు వస్తాయన్నారు.

# ప్రభుత్వ లక్ష్యాల కనుగుణంగా పనిచేయాలి: ఎంపిపి సరళహన్మంతరెడ్డి

మిర్యాలగూడ రూరల్, జూలై 22 (ప్రభాతవార్త)

గ్రామాల సత్వర, సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల కనుగుణంగా పనిచేయాలని మిర్యాలగూడ ఎంపిపి నూకల సరళహన్మంతరెడ్డి అన్నారు. స్థానిక మండల పరిషత్ సమావేశమందిరంలో తన అధ్యక్షతన ఏర్పాటు చేసిన అభివృద్ధి పనుల సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో సామూహిక ఇంకుడు గుంతలు, హరితహారం కార్యక్రమాన్ని ప్రజా భాగస్వామ్యంతో స్థానిక ప్రజాప్రతినిధుల, అధికారుల సమన్వయ, సహకారంతో నూరుశాతం లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. మిర్యాలగూడ ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులు సమ్మెలో ఉన్నందున ప్రత్యామ్నాయ ఏర్పాట్లతో పారిశుద్ధ్య పనులు చేపట్టాలన్నారు. అభివృద్ధి పనులపై నిర్లక్ష్యం తగదని, సమస్యలుంటే తమ దృష్టికి తీసుకరావాలన్నారు. అదే విధంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలపై జరిగిన సమీక్షలో కొనుగోళ్ల వివరాలు, బిల్లుల



చెల్లింపులపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో ఎంపిఓ వీరారెడ్డి, పిఆర్ఏ చిల్లంచర్ల ఆదినారాయణ, కార్యాలయ పర్యవేక్షకులు పి.కరుణాకర్‌రావు, ఎపిఓ కళావతి, ఎపిఎం కృష్ణమూర్తి, టిఎలు సౌజన్య, రాజేశ్వరి, పురుషోత్తం, రేణుక, అండాలు తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్త కుటుంబానికి అండగా నిలిచిన బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు, స్థానిక ఎంపీటీసీ

ఆత్మకూరు(ఎం) (ప్రభాతవార్త):

మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ కార్యకర్త ఆలేటి నరసింహ గౌడ్ తండ్రి ఆలేటి యాదయ్య గౌడ్ శుక్రవారం సాయంత్రం ఆకస్మిక మృతి చెందడం జరిగింది. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని తెలియజేస్తూ మండల పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్, స్థానిక ఎంపీటీసీ యాస కవిత ఇంద్రారెడ్డి కలిసి పార్టీ తరపున రూ.10వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్, రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ యాస ఇంద్రారెడ్డి, పట్టణ శాఖ అధ్యక్షులు కోరే వెంకన్న, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గడ్డం దశరథ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి బూడిద శేఖర్ గౌడ్, మహిళా విభాగం అధ్యక్షురాలు సోలిపురం అరుణ, ప్రధాన కార్యదర్శి తవిటి లక్ష్మి, సోషల్ మీడియా మండల కన్వీనర్ ఎలగందుల విజయ్, కోకన్వీనర్ ఎండి.అహ్మద్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు ఎండి.అజీముద్దీన్, రైతు కోఆర్డినేటర్ నాతిరాజు గౌడ్, స్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించిన సర్పంచ్ నగేష్

ఆత్మకూరు(ఎం) (ప్రభాతవార్త):

మండల కేంద్రంలోని అంగన్వాడీ 6వ కేంద్రాన్ని స్థానిక సర్పంచ్ జన్నాయికోడే నగేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు పిల్లలు హాజరు శాతాన్ని, పోషక ఆహార పదార్థాలను పరిశీలించి నాణ్యత ప్రమాణాల గురించి సంబంధిత అంగన్వాడీ టీచర్ జానకిని అడిగి తెలుసుకున్నారు.

## పాలసంఘాన్ని ధ్వంసం చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి

తుర్కపల్లి (ప్రభాతవార్త):

తుర్కపల్లి మండలం దయ్యం బండ గ్రామపంచాయతీ పరిధిలోని పాల సంఘాన్ని ధ్వంసం చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని పాల సంఘం చైర్మన్ మాడోత్ మహేందర్ కోరారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. శుక్రవారం సాయంత్రం పాల సంఘం మాజీ చైర్మన్ మాడోత్ లక్ష్మణ్ నాయక్ పాల సేకరణ కేంద్రంలోని పరికరాలను ధ్వంసం చేసి నిండుగా ఉన్న యాభై లీటర్ల పాల క్యాన్‌ను వృధాగా పోరాపోయడం జరిగిందని తెలిపారు. ఆ సమయంలో తండాలోని ప్రజలంతా చూస్తుండగానే దాడి చేసారని, అతనిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

## భవన నిర్మాణ కార్మికురాలు మైసొల్లా మంగమ్మ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి: సిఐటియు

వలిగొండ (ప్రభాతవార్త):

వలిగొండ భవన నిర్మాణ కార్మిక సంఘం మండల నాయకులు మైసొల్లా నర్సింహా భార్య భవన నిర్మాణకార్మికురాలు మంగమ్మ అనారోగ్యంతో మృతి చెందగా ఆమె కుటుంబానికి రూ.5లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని సిఐటియు జిల్లా సహాయకార్యదర్శి తుర్కపల్లి సురేందర్, బిల్డింగ్ వర్కర్స్ జిల్లా నాయకులు రాధారపు మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగమ్మ భౌతికాయంపై పుష్పగుచ్చం ఉంచి జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిల్డింగ్ వర్కర్స్ మండల అధ్యక్షులు సింగారం వెంకటేష్, చేగురి నాగేష్, మల్లా కుమార్, ఉక్కురి స్వామి, పోలేపాక శంకర్, బీరప్ప, శ్రీను, పల్లెర్ల రాజు, లక్ష్మయ్య, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.




## విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి

## -ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు ఎం.ఎ అరీఫ్

మిర్యాలగూడ రూరల్, జూలై 22 (ప్రభాతవార్త)

విద్యారంగ సమస్యల పరిష్కారంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు ఎంఎ అరీఫ్ అన్నారు. శనివారం మిర్యాలగూడ కాంగ్రెస్ కార్యాలయంలో ఎన్ఎస్‌యుఐలో చేరండి భావి భారత నిర్మాతలు కండి అనే నినాదంతో నిర్వహించిన సమావేశంలో అయన మాట్లాడుతూ కేజిటూ పిజి, ఫీజు రియంబర్స్‌మెంట్ అమలులో జాప్యంతో పాటు జాబ్ క్యాలెండర్ అమల్లో నిర్లక్ష్యం వహిస్తున్నట్లు ఆరోపించారు. ఉద్యోగ నియామకాల్లో అవినీతి అక్రమాలునాయని ఆరోపించారు. అనంతరం కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు రూపావత్ హరిప్రసాద్, ఇంద్ర, ధనావత్ శివనాయక్, రాము, నితిన్‌నాయక్, పవన్, శుభాష్, అజామ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## సూర్యక్షేత్రంలో హైకోర్టు న్యాయమూర్తి పూజలు

జాజిరెడ్డిగూడెం 22 (ప్రభాతవార్త)

తెలంగాణ రాష్ట్రంలోని తొలి సూర్యక్షేత్రమైన జాజిరెడ్డిగూడెం మండల పరిధిలోని తిమ్మాపురంలో గల అఖండ జ్యోతి స్వరూప శ్రీ సూర్యనారాయణ క్షేత్రంలో శనివారం హైకోర్టు న్యాయమూర్తి రాధారాణి, జిల్లా న్యాయమూర్తి రాజగోపాల్ సందర్శించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. క్షేత్ర విశిష్టతను సూర్య దేవాలయ వ్యవస్థాపకుడు కాకులారపు జనార్దన్‌రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోర్టు సూపరిండెంట్ సంజయ్‌కుమార్, అర్చకులు రామశర్మ, శివరామ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికుల భిక్షాటన

శాలిగౌరారం 22 (ప్రభాతవార్త)



తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చనందుకు నిరసనగా శాలిగౌరారంలో గ్రామపంచాయతీ కార్మికులు వీధుల్లో ప్రదర్శనగా వెళ్లి భిక్షాటన చేశారు. శాలిగౌరారంలో గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న నిరవధిక సమ్మె శనివారం 17వ రోజుకు చేరుకుంది. మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేసి తమకు ప్రభుత్వ గ్రాంట్ ద్వారా వేతనాలు ఇచ్చి పర్మినెంట్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ కార్మికుల అధ్యక్షులు గూని గంగరాములు, మండల అధ్యక్షులు చర్లపల్లి వెంకటేశ్వర్లు, గౌరవాధ్యక్షులు మండల సాయిలు, ఉపాధ్యక్షులు నగేష్, కార్యదర్శి వెంకన్న, కోశాధికారి మల్లేష్, కార్యవర్గ సభ్యులు కె.వెంకన్న, సైదులు, మల్లేష్, ఉపేందర్, శ్రీను, నర్సింహా, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు నమోదు పకడ్బందీగా చేపట్టాలి

శాలిగౌరారం 22 (ప్రభాతవార్త)

ఓటరు నమోదు పకడ్బందీగా చేపట్టాలని మండల తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాల యంలో శనివారం బిఎల్ఓ, సూ పర్‌వైజర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తహ సీల్దార్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ఏ ఒక్క ఓటరు కూడా మిగలకుండా అందరిని నమోదు చేయాలని సూచించారు. ఎవరైనా చనిపోయినట్లయితే వారిని ఓటరు జాబితా నుండి తొలగించి ఓటరు జాబితా సక్రమంగా ఏలాంటి తప్పులు లేకుండా ఉండేటట్లు జాబితాను నమోదు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ శ్రీకాంత్, సత్తార్, ఆర్ఐ నవీన్, ఏఎస్ఓ రాందాస్, బిఎల్ఓలు, సూపర్‌వైజర్లు, గ్రామపంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయితీ కార్మికులను పర్మినెంట్ చేయాలి

పెన్‌పహాడ్, జూలై 22 ప్రభాతవార్త

గ్రామపంచాయితీ కార్మికులను తెలంగాణ ప్రభుత్వం వెంటనే పర్మినెంట్ చేయాలని ఆ సంఘం మండల అధ్యక్షుడు రణపంగ వెంకన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చశ్త్రారు. జిపి కార్మికులు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెలో భాగంగా మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఎదుట చేపట్టిన సమ్మె శనివారం 17వ రోజుకు చేరుకోగా సమ్మెలో పాల్గొని మాట్లాడారు. గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, జీవో 51 ప్రకారం మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేసి జీవో 60 ప్రకారం కారోబార్లకు రూ. 19500, స్వీపర్లు, సిబ్బందికి రూ. 15,500 వేతనం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. చనిపోయిన వారి కుటుంబాలకు రూ. 10 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని, అర్హులైన వారికి కార్యదర్శులుగా ప్రమోషన్ అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల కార్యదర్శి నకిరేకంటి నరసయ్య, కార్మికులు విజయకుమార్, సైదులు, వెంకన్న, సోమయ్య, లక్ష్మణ్, గోపాల్, ఉపేందర్, వెంకటమ్మ, భిక్షం, రజిని, శంకర్, నాగయ్య, మట్టపల్లి బాలాజి, శ్రీను, సైదులు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులకు బహుమతుల పంపిణీ

పెన్‌పహాడ్, జూలై 22 ప్రభాతవార్త



రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి పుట్టిన రోజును పురస్కరించుకుని ఈ నెల మొదటి వారంలో గ్రామ స్థాయిలో నిర్వహించిన జీజేఆర్ కప్ క్రీడల్లో గెలుపొందిన క్రీడాకారులకు మంత్రి సహకారంతో అందించిన బహుమతులను వివిధ గ్రామాల్లో క్రీడాకారులకు శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో గ్రామశాఖ అధ్యక్షుడు ఒగ్గు గోపి, స్థానిక ఎంపిటిసి ఊరుకొండ జానకమ్మ రాధాకృష్ణ, జల్మాలకుంట తండా గ్రామంలో సర్పంచ్ ధీరావత్ రేచల్ నాగేందర్, న్యూ బంజారాహిల్స్ తండా సర్పంచ్ ధరావత్ భిక్షం నాయక్, దూపహాడ్ సర్పంచ్ బిట్టు నాగేశ్వరరావు చేతుల మీదుగా గ్రామ స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి జగదీష్‌రెడ్డి అందరూ బాగుండాలి అందులో నేనుండాలి అనే మంచి నడవడి కలిగిన వ్యక్తిని అందుకే ఒక్కడే పుట్టిన రోజు కార్యక్రమం నిర్వహించకుండా తన పుట్టిన రోజు సందర్భంగా అన్ని గ్రామాల్లో క్రీడాకారుల్ల ఉత్సాహం నింపేందుకు గ్రామం నుండి నియోజకవర్గ స్థాయి వరకు వివిధ రకాల క్రీడలు నిర్వహించి గెలుపొందిన క్రీడాకారులకు తన స్వంత నిధుల నుండి బహుమతులను అందించారని అన్నారు. బహుమతులను క్రీడాకారులు సద్వినియోగం చేసుకుని రానున్న ఎన్నికల్లో జగదీష్‌రెడ్డి లాంటి మంచి వ్యక్తిని మరలా ఎన్నుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల్లోని నాయకులు, ప్రజాప్రతినిధులు, క్రీడాకారులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# చెస్ ఫెస్టివల్‌లో సత్తా చాటిన సూర్యాపేట బాలిక

## 45వ చెస్ ఒలంపియాడ్‌కు ఆహ్వానం

ప్రభాతవార్త, సూర్యాపేట



కమీషన్ ఫర్ ఉమెన్ చెస్, వరల్డ్ చెస్ ఫెడరేషన్ ఫిడే సంయుక్తంగా టోర్నలో వేదికగా నిర వ్రహించిన క్వీన్స్ ఆన్‌లైన్ ఫెస్టివల్ 2023లో రాడికల్ చెస్ అకాడమీకి చెందిన బాలిక చేబ్రోలు దివ్య భవాని అండర్ - 16 విభాగంలో ఏడు రౌండ్లు గెలిచి ప్రథమ స్థానం సాధించింది. 193 దేశాల క్రీడాకారులు పాల్గొనగా ఈస్ట్, వెస్ట్ ఏసియా నుండి నలుగురు చొప్పున క్రీడాకారులు సెమీఫైనల్ చే రుకోగా ఆరు రౌండ్లు గెలిచి గెలిచి తృతీయ స్థానం సాధించి ఫైనల్‌కు అర్హత సాధించింది. జూలై 16న రౌండ్ రాబిన్ పద్ధతిలో జరిగిన ఫైనల్స్‌లో ఏడు రౌండ్లు గెలిచి ప్రథమ స్థానం దక్కించుకు ంది. అన్‌రేటెడ్ ప్రిన్సెస్ ఆఫ్ ద వరల్డ్ 2023 అవార్డును గెలుచుకున్నట్లు కోచ్ ఎడవెల్లి అనిల్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విజయంలో దివ్యభవాని, కోచ్ అనిల్‌కుమార్‌లు హంగేరీ దేశంలోని బుడాపెస్ట్‌లో జరిగే 45వ చెస్ ఒలంపియాడ్‌కు ఆహ్వానం లభించింది. అక్కడే సూపర్ గ్రాండ్ మాస్టర్ చేతుల మీదుగా అన్‌రేటెడ్ ప్రిన్సెస్ ఆఫ్ ద వరల్డ్ 2023 అవార్డును అ ందుకోనున్నట్లు ఆయన తెలిపారు. ఈ విజయం పట్ల రాష్ట్ర చెస్ అసోసియేషన్ ఆనందం వ్యక్తం చేసి ంది. దివ్యభవానిని తోటి క్రీడాకారులు, తల్లిదండ్రులు అభినందించారు.

# ఘనంగా గోదాదేవి తిరునక్షత్ర వేడుకలు

సూర్యాపేట కల్చరల్, జూలై 22 ప్రభాతవార్త



జిల్లా కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో శనివారం గోదాదేవి తిరునక్షత్ర వేడుకలు, పుట్టిన రోజు ఘనంగా ఆలయ ప్రధాన అర్చకులు నల్లాన్ చక్రవర్తుల వేణుగోపాలచార్యుల ఆధ్వర్యంలో అండాల్ గోష్టి భక్త బృందం, వికాస తరంగిణి సభ్యుల కీర్తనలు, భజనలతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. ఈ సందర్భంగా అమ్మవారికి నవకలశ, తిరుమంజనస్నపనం అర్చకులు ఘనంగా నిర్వహించారు. శనివారం అమ్మవారి పుట్టిన రోజు కలిసి రావడంతో ఆలయం భక్తజనంతో సందడిగా నెలకొంది. పూజల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు, తదియారాధాన, అన్నప్రసాదాలు అందజేశారు. సాయంత్రం పట్టుచీరలతో అమ్మవారిని అలంకరించి పూల పల్లకిలో ఆలయ సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు శ్రీహరి ఆచార్యులు, సంకర్షణాచార్యులు, హరిచరణ్ ఆచార్యులు, ఫణికుమార్ ఆచార్యులు, ఆలయ కార్య నిర్వాహక అధికారి వై. శ్రీనివాసరెడ్డి, అండాల్ గోష్టి, వికాస తరంగిణి భక్త బృందం తదితరులు పాల్గొన్నారు.

# పంచాయితీ కార్మికులపై కక్ష సాధింపు చర్యలు మానుకోవాలి

మోతె, జూలై 22 ప్రభాతవార్త



గ్రామపంచాయితీ కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించకుండా ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడడం తగదని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయం ముందు గత 17 రోజులుగా నిరసన దీక్ష కొనసాగిస్తున్న గ్రామపంచాయితీ కార్మికులకు మద్దతు తెలిపి ఆయన మాట్లాడుతూ తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని గత 17 రోజులుగా శాంతియుతంగా ఆందోళన చేస్తున్న ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయితీ కార్మికుల మనుగడకే నష్టం కలిగించే విధంగా ఉన్న మల్టీపర్పస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 60 ప్రకారం కనీస వేతనం రూ. 19 వేలు ఇవ్వాలని, ప్రమాదంలో మృతి చెందిన కార్మికుడికి రూ. 10 లక్షల పరిహారం చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పించాలన్నారు. న్యాయమైన సమస్యలు పరిష్కరించేంత వరకు పోరాటాన్ని కొనసాగించాలని, గ్రామపంచాయితీ కార్మికుల పోరాటానికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు సీనియర్ నాయకులు గుంటగాని యేసు, చిట్యాల రవిచంద్ర, నాయకులు జలగం తిరపతయ్య, పరశురాములు, పొడపంగి లక్ష్మీనారాయణ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.




# ఉమెన్ చాంద్‌కు నివాళులర్పించిన జనగాం ఉపేందర్‌రెడ్డి

ఆలేరు, జూలై 22, ప్రభాతవార్త:



కేరళ మాజీ ముఖ్యమంత్రి ఉమెన్ చాందీ బెంగళూరులో తుది శ్వాస విడిచారు. కావున గందీబవన్‌లో మాజీ రాజ్యసభ సభ్యులు హనుమంతరావు సమక్షంలో గాందీభవనంలో నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే కోదండ రెడ్డి, సాయికుమార్, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి ఆలేరు నియోజకవర్గం నుండి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉపేందర్‌రెడ్డి మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి ఉమెన్ చాంద్ కేరళ రాష్ట్రంలో రెండు సార్లు ముఖ్యమంత్రిగా 12 సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. వారు కాంగ్రెస్ పార్టీ నిస్వార్థపరులుగా పనిచేశారు. కేరళ రాష్ట్రాన్ని అభివృద్ధి పథకంలో నడిపారు. కాంగ్రెస్ పార్టీకి వారొక దిక్కు చూసిన పని చేశారని అన్నారు. వారి స్ఫూర్తితోనే తెలంగాణ రాష్ట్రంలో పార్టీని అధికారం రాణికి పనిచేస్తామని తెలిపారు.

# మహేంద్ర యువసేన ఆధ్వర్యంలో ఉచిత డ్రైవింగ్ లైసెన్స్‌లు

ఆలేరు, జూలై 22, ప్రభాతవార్త:



ఆలేరు నియోజకవర్గ యువతి, యువకులకు మహేంద్ర యువసేన ఆధ్వర్యంలో, డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి తన సొంత ఖర్చులతో ఉచిత డ్రైవింగ్ లైసెన్స్‌లు పురపాలక సంఘం చైర్మన్ వస్పరి శంకరయ్య జిల్లా ఆర్టీఏ సభ్యులు పంతం కృష్ణలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శనివారం స్తానిక పట్టణ కేంద్రంలో రహదారి బంగ్లా వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ డ్రైవింగ్ వచ్చి 18 సంవత్సరాలు నిండి లైసెన్స్‌లు లేక జరిమానాలు కట్టవలసిన అవసరం లేకుండా, మహేంద్ర యువసేన ఆధ్వర్యంలో పట్టణంలోని లైట్ వెహికిల్స్ కార్యాలయం వద్ద ఈ నెల 28వ తేదీన దరఖాస్తులు స్వీకరించినట్లు చెప్పారు. ఎస్ఎస్సీ మెమో, ఆధార్‌కార్డు, పాస్ ఫోటోలు, పాన్ కార్డు జిరాక్సు అందజేయాలని కోరారు. టూ వీలర్, ఫోర్ వీలర్ ప్రస్తుతం లెర్నింగ్ లైసెన్స్‌తో 45 రోజులు తర్వాత పర్మినెంట్ లైసెన్స్ ఇప్పించడం జరుగుతుందన్నారు.

# పాలిటెక్నిక్ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు

సూర్యాపేట కల్చరల్, జూలై 22 ప్రభాతవార్త

స్థానిక ప్రభుత్వ బాలికల పాలిటెక్నిక్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్, సివిల్ ఇంజనీరింగ్ నందు మిగిలిన సీట్లకు స్పాట్ అడ్మిషన్ల కోసం ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ నరసింహారావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖాళీల వివరాలు ఈ నెల 25న కళాశాల నోటీస్ బోర్డుపై ప్రదర్శించనున్నట్లు తెలిపారు. పాలిసెట్ రాసిన వారు, రాయని వారు ఈ నెల 25 నుండి 27 లోపు ధరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ నెల 28న ఉదయం 10 గంటలకు ఒరిజినల్ సర్టిఫికెట్లు, జీరాక్స్ సెట్‌తో విద్యార్థినిలు హాజరు కావాలని సూచించారు. అడ్మిషన్ పొందిన విద్యార్థినిలు అదే రోజున కళాశాలలో జాయిన్ కావాలని సూచించారు

# అక్రమాలకు అడ్డాగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు

### -అసంపూర్తి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను సందర్శించకుండా అడ్డుకున్న పోలీసులు



*భూధాన్ పోచంపల్లి ప్రభాతవార్త:*

అక్రమాలకు అడ్డాగా డబ్బులు బెడ్ రూమ్ ఇండ్లు మారుతున్నాయని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గూడూరు నారాయణరెడ్డి అన్నారు. భువనగిరి నియోజకవర్గం పోచంపల్లి మున్సిపల్ పరిధిలోని రేవణపల్లిలో అసంతృప్తిగా నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గూడూరు నారాయణరెడ్డితోపాటు బీజేపీ నాయకులు పరిశీలించేందుకు వెలుతుంటే పోలీసులు అడ్డుకొని అదుపులోకి తీసుకొని భూదాన్‌పోచంపల్లి పోలీస్ స్టేషన్‌కి తరలించారు. ఈ సందర్భంగా గూడూరు నారాయణరెడ్డి మాట్లాడుతూ.. 2014 ఎన్నికల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ ఓట్ల కోసం వచ్చినప్పుడు అల్లుడు బిడ్డ వస్తే ఎక్కడ ఉంటారని, పేద ప్రజలకు మాయమాటలు చెప్పి నమ్మించి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టిస్తామని చెప్పి అల్లుడు బిడ్డకు ఒక రూమ్ కావాలే, కొడుకు కోడలికి ఒక రూమ్ కావాలే అని మన తెలంగాణ యాసలో భాషలో మాట్లాడి ప్రజలను మోసం చేసాడని ఆరోపించారు. నేడు నియోజకవర్గంలో ఒక్కటంటే ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లును కూడా ఏ పేద ప్రజలకు కేటాయించలేదని, భువనగిరి నియోజకవర్గంలో ఏ ఒక్కరికైన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించారో ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి చెప్పాలని, ఎమ్మెల్యేగా పైళ్ల శేఖర్‌రెడ్డి తొమ్మిదిన్నర ఎండ్లలో ఏ ఒక్కరోజు కూడా అసెంబ్లీలో నియోజకవర్గంలోని పేదల ఇండ్లపైన మాట్లాడలేని, చేతకాని దద్దమ్మ ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి అని విమర్శించారు. అసంపూర్తిగా నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పేదలకు ఇళ్లు ఇచ్చినట్లు లక్కీడ్రా ద్వారా కేటాయింపులు చేసి పేపర్‌లలో ఇండ్లు పంచినట్లు డ్రామాలు చేస్తూ పేద ప్రజలను మోసం చేశారని ఆరోపించారు. హడావిడిగా మార్చి నెలలో కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ సమావేశాల దృష్టిలో పెట్టుకుని పేదలకు ఇళ్లు కేటాయించిన నిధుల కోసం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించినట్లు పేర్ల లిస్ట్ తయారు చేసినట్టు ప్రజలను నమ్మించి, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు కేంద్రం ఇచ్చిన నిధులను ముఖ్యమంత్రి కేసీఆర్ కాజేయడానికి ఆడిన నాటకం అని నారాయణ రెడ్డి ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ, మండల అధ్యక్షుడు చొక్కా రెడ్డి, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురకంటి రంగారెడ్డి, మండల నాయులు బస్వ లింగం, శ్రీనివాస్, రామకృష్ణ, బస్వయ్య, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనం రూ.21 వేలు ఇవ్వాలి



*తుర్కపల్లి ప్రభాతవార్త:*

తుర్కపల్లి మండల కేంద్రంలోని 17వ రోజుకు చేరుకున్న గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెకు సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి బోడ ఉదయభాగ్య సంఘీభావం తెలుపుతూ గ్రామపంచాయతీ కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికులందరినీ పర్మినెంట్ చేసి కనీస వేతనం రూ. 21వేలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రప్రభుత్వం జీవో నెంబర్ 51 తీసుకొచ్చి మల్టీ పర్పస్ విధానాన్ని అమలు చేస్తుందని, దీన్ని సవరించాలని డిమాండ్ చేశారు. వెంటనే ప్రభుత్వం స్పందించి ప్రభుత్వ ఉద్యోగులుగా పర్మినెంట్ చేయాలని, ఆరోగ్య భద్రత ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమ్మెకు భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గొరిగె సోములు, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు పోతరాజు జహంగీర్, బొడ్డుపల్లి వెంకటేశం, రైతు సంఘం జిల్లా నాయకుడు కొక్కొండ లింగయ్య, సిఐటియు మండల కన్వీనర్ తూటి వెంకటేశం, సిఐటియు జిల్లా నాయకులు గడ్డమీది నరసింహ, కళాకారులు ఎండి.జహంగీర్, గ్రామపంచాయతీ సంఘం మండల అధ్యక్షులు పల్లెపాటి లక్ష్మీనరసింహ, ఉపాధ్యక్షులు ఎరుకల స్వామి గౌడ్, ప్రధాన కార్యదర్శి కసరబోయిన శ్రీశైలం, ప్రచార కార్యదర్శి భూషి శేఖర్, కోశాధికారి కృష్ణ, కార్యవర్గ సభ్యులు ధనావత్ మల్లేశం, బాద్గా బాలాజీ, గోపాల్, సంతోష, పద్మ, పోచమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## గుంతలమయమైన నాగారం రోడ్డుకు వెంటనే మరమ్మత్తులు చేయాలి: సిపిఎం



*వలిగొండ ప్రభాతవార్త:*

మండలంలోని నాగారం గ్రామంలో భువనగిరి చిట్యాల ప్రధాన రహదారి గుంతల మయమై ప్రమాదాలకు నిలయంగా మారిన రోడ్డుకు వెంటనే మరమ్మతులు చేయాలని శనివారం సిపిఎం ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు తుర్కపల్లి సురేందర్, కల్యాల రామచందర్‌లు మాట్లాడుతూ.. నల్గొండ, భువనగిరి రహదారికి అనుసంధానంతో పాటు వలిగొండ చౌటుప్పల్‌కు అనుసంధానంగా ఉన్న నాగారం గ్రామంలో రోడ్డు పూర్తిగా పెద్ద పెద్ద గుంతలుగా ఏర్పడి అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని, ప్రభుత్వం అధికారులు, ప్రజా ప్రతినిధులు ఏమాత్రం మరమ్మతులు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. వెంటనే ఆర్ అండ్ బి అధికారులు, స్థానిక శాసనసభ్యులు శేఖర్‌రెడ్డి స్పందించి నాగారం గ్రామంలో గుంతలమయమైన రోడ్డుకు మరమ్మత్తులు చేయడంతోపాటు చౌటుప్పల్ మూల మలుపు వద్ద సిసి రోడ్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా వలిగొండ, నాగారం గ్రామాల మధ్య ఉన్న మూసీ బ్రిడ్జిపై ఏర్పడిన గుంతలను వెంటనే పూడ్చాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించని పక్షంలో నాగారం గ్రామంలో పరిసర ప్రాంతాల ప్రజల్ని సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు గర్దాసు నరసింహ, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి ధ్యానబోయిన యాదగిరి, వేముల లక్ష్మయ్య, ఏర్వ వెంకటేశం, స్థానిక సిపిఎం నాయకులు ఆలకుంట్ల నరసింహ, గొల్ల దశరథ స్వామి, దాస్ మంగ వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటు నమోదుపై బూత్ స్థాయి అధికారులకు, సూపర్వైజర్లకు శిక్షణ

*వలిగొండ ప్రభాతవార్త:*



ఓటు హక్కు నమోదు 2వ ఎస్ఎస్ఆర్ 2023 పురస్కరించుకుని బూత్ స్థాయి అధికారులకు, సూపర్వైజర్లకు 94 భువనగిరి అసెంబ్లీ నియోజకవర్గం ఓటరు నమోదు అధికారి, భువనగిరి అసెంబ్లీ నియోజకవర్గం ఓటరు నమోదు అధికారి, భువనగిరి ఆర్డిఓ మధుసూదన్, తహసిల్దార్ గణేష్‌నాయక్‌లు ఓటు నమోదుపై అవగాహన కల్పించారు. డేట్ ఆఫ్ బర్త్ సక్రమంగా ఉండే విధంగా, ఒకే కుటుంబానికి సంబంధించిన ఓట్లను ఒకే బూత్, ఒకే వార్డులో ఉండే విధంగా సవరించాలని, ఓటరు లిస్టు వచ్చిన తరువాత సవరణ చాలని సూచించారు. ఏమైనా న ందేహాలు ఉంటే వెంటనే తెలుస ుకొని నమోదు ప్రక్రియను సరిచే యాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో మాస్టర్ ట్రైనర్స్ ఆలకుంట్ల శ్రీనివాస్, బద్దం శ్యాంసుందర్‌రెడ్డి, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## యాద్రాద్రి భువనగిరి వార్త

## లహరి గుండె చికిత్సకు సీఎంవో నుండి రూ.5లక్షలు ఆర్థిక సహాయం

*యాదగిరిగుట్ట ప్రభాతవార్త:*



యాదగిరిగుట్ట మండలం చిన్న గౌరాయపల్లి గ్రామంలోని చేనేత కుటుంబానికి చెందిన అనబత్తుల సత్యనారాయణ కూతురు అనబత్తుల లహరి, అకస్మాత్తుగా గుండె సంబంధిత వ్యాధికి లోనై హైదరాబాదులోని ప్రైవేట్ దవఖానలో చేరడం జరిగింది. అన్ని రకాల టెస్టులు జరిపిన తర్వాత గుండె పరిమాణం చిన్నది కావడంతో అత్యవసరంగా గుండె మార్పిడి చేయవలసి ఉంటుందని చెప్పడంతో వారి కుటుంబ సభ్యులు స్థానిక నాయకులతో కలిసి ఆలేరు శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డిని సంప్రదించడం జరిగింది. విషయం తెలుసుకున్న శాసనసభ్యురాలు వెంటనే స్పందించి హైదరాబాద్‌లోని నిమ్స్ హాస్పిటల్ డాక్టర్ అమరేశ్వర్‌రావుతో మాట్లాడడం జరిగింది. వారు రిపోర్ట్స్ అన్ని చూసిన తర్వాత ప్రస్తుతం చికిత్స కోసం రూ.5లక్షలు అవసరమని చెప్పడంతో శాసనసభ్యురాలు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌కి చేరవేయడంతో సీఎంఓ నుండి నిమ్స్ హాస్పిటల్‌కి రూ.5లక్షలు ఎల్ఓసీ కొరకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. నిమ్స్ హాస్పిటల్ వారు రెండు రోజుల్లో లండన్ నుండి కార్డియక్ స్పెషలిస్టులు వస్తున్న విషయం తెలుసుకుని అవసరమైతే వారికి కూడా చూపించి చికిత్స చేపిస్తామని కుటుంబ సభ్యులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని గొంగిడి సునీత తెలియజేశారు. అందుకు కుటుంబ సభ్యులు స్పందిస్తూ మా అమ్మాయి పరిస్థితిని తెలుసుకొని వెంటనే స్పందించిన ఆలేరు శాసనసభ్యులు గొంగిడి సునీత మహేందర్‌రెడ్డికి జీవితాంతం రుణపడి ఉంటామని చెప్పడం జరిగింది.

## యువతను ఆకర్షిస్తున్న కాంగ్రెస్, బీఆర్ఎస్ శ్రేణులు

*వలిగొండ ప్రభాతవార్త:*



ఎన్నికలు సమీపిస్తుండడంతో ఇరు పార్టీలు పోటీ పోటీగా ఉచిత సేవలు భువనగిరి నియోజకవర్గంలోని వలిగొండ మండల కేంద్రంలో ఆకర్షించే పనులు ప్రారంభించారు. 18 నుండి 50 సంవత్సరాలలోపు ఉన్న వ్యక్తులకు ఉచితంగా డ్రైవింగ్ లైసెన్స్‌లు ఇప్పించే పనిలో నిమగ్నమైయ్యారు. శనివారం కాంగ్రెస్ బీఆర్ఎస్ పట్టణ పార్టీల ఆధ్వర్యంలో ప్రధాన కూడలిలో శిబిరం ఏర్పాటు చేసి దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. ఈ కార్యక్రమాలలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కంకల కృష్ణయ్య, ఎదురుగట్ల బాల్ నర్సింహ, దండ మల్లికార్జున్, వ్యతం నర్సింహ, మైసొళ్ల ప్రవీన్, భిక్షపతి, పల్లెర్ల సుధాకర్, కిరణ్, బిఆర్ఎస్ పట్టణ పార్టీ అధ్యక్షులు ఎమ్మె లింగస్వామి, పాలెపాక బిక్షపతి, ఈ.నర్సింహ, మన్నెం ప్రభాకర్‌రెడ్డి, పాలెపాక సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటించిన మనోయోగ్ ఫౌండేషన్

*ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:*

మండల కేంద్రంలో శనివారం మనోయోగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మోత్కూర్ నుండి భువనగిరి వెళ్లే ప్రధాన రహదారి బస్ స్టాప్ వద్ద మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి మజ్జిగ నరేష్, టీఆర్ఎస్ యూత్ విభాగం నాయకులు మద్దెల సాయిరాం గౌడ్, ఎన్ఎస్‌యుఐ మనోజ్‌కుమార్, తవిటి రాజు, ఆటో యూనియన్ నాయకులు గద్దం వీరస్వామి, దొంతరబోయిన రవి, యాదగిరి తదితరులు ఆత్మకూరు మండల కేంద్రంలో ఉన్నటువంటి యువత పాల్గొని మొక్కలు నాటడం జరిగింది.

# చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు

## - ఎస్ఐ పరమేష్



*నేరేడుచర్లటౌన్ జూలై 22 ప్రభాతవార్త*

చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చట్టరీత్యా చర ్యలు తీసుకుంటామని నేరేడుచర్ల ఎస్ఐ పి.పరమేష్ అన్నారు. ఆయన శనివారం నేరేడుచర్ల ఎస్ఐగా బదిలీపై రాగా పదవీ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా మాట్లాడుతూయువత గంజాయిలాంటి దురవాట్లకు బానిస కాకూడదని, గంజాయి అమ్మినా, తీసుకున్నా నేరమని వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించరాదన్నారు. మైనర్లు వాహనాలు నడిపితే కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. నేరేడుచర్ల మున్సిపాల్టీ పరిధిలో ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపడతామని పేర్కొన్నారు.

# శ్రీస్వయంభు శివలింగమును దర్శించుకున్న జిల్లా కలెక్టర్ వెంకటరావు దంపతులు

*మేళ్ళచెరువు జూలై 22 ప్రభాతవార్త*

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో వేంచేసియున్న స్వయంభు శివలింగమును శనివారం సూర్యపేట జిల్లా కలెక్టర్ వెంకట్‌రావు దంపతులు దర్శించుకున్నారు. కలెక్టర్ దంపతులను ఆలయ మర్యాదలతో పూర్ణకుంభ స్వాగతం పలికారు. గోత్ర నామాలతో గణపతిపూజ, మహన్యాస పూర్వక రుద్రాభిషేకములు, కుంకుమార్చనలు జరిపించారు. కలెక్టర్ దంపతులను ఆలయ మర్యాదలతో ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం జరిపి స్వామివారి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమాలలో హుజూర్‌నగర్ ఆర్డీఓ జగదీశ్వర్‌రెడ్డి, తహసిల్దార్ కొల్లు దామోదర్‌రావు, కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులుకొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, కూన్‌రెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సింహారెడ్డితోపాటు పలువురుపాల్గొన్నారు.



# ఘనంగా దాశరథి కృష్ణమాచార్యుల జయంతి వేడుకలు

*తుంగతుర్తి 22 ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ చైర్మెన్ గోపగాని రమేష్‌గౌడ్ ఆధ్వర్యంలో కవి దాశరథి కృష్ణమాచార్యుల జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు ఆయన చిత్రపటానికి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. దాశరథి తెలంగాణ కవిగా, రచయితగా తెలంగాణ విముక్తి కోసం కృషి చేశాడని నిజాం ప్రభువును ఎదిరిస్తూ అనేక రచనలు రచించారని అన్నారు. నా తెలంగాణ కోటి రతనాల వీణ అని గర్వంగా ప్రకటించి ఇనాటి ఉద్యమానికి ప్రేరణనందించిన మహానీయుడని కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు గుండగాని రాములుగౌడ్, కటకం వెంకటేశ్వర్లు, శ్రీనివాస్‌గౌడ్, సంతోష్‌గౌడ్, సూరయ్య, నాగమల్లు, రవికుమార్, పరమేష్, వెంకన్నగౌడ్, అఖిల్, నరసింహ, సుధాకర్, వెంకన్న, సాయికిరణ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# మర్రికుంట తండాకు బిటీ రోడ్డు ఏర్పాటు చేయాలి

*తిరుమలగిరి 22 ప్రభాతవార్త*

తిరుమలగిరి మండల పరిధిలోని మర్రికుంట తండాకు బీటీ రోడ్డు ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎల్సోజు నరేష్ అన్నారు. శనివారం బురదమయంగా మారిన రోడ్డుపై మహిళలతో, యువకులతో కలిసి నాట్లు వేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మర్రికుంట తండా గ్రామపంచాయతీకి వెళ్లే రహదారి గుంతలతో అస్తవ్యస్తంగా ఉండడం వల్ల బాటసారులకు, పాఠశాలకు వెళ్లే విద్యార్థులకు, ఆకస్మికంగా ప్రమాదాలు జరిగిన, గర్భిణీ స్త్రీలు ఆసుపత్రికి వెళ్లాలన్న అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ విషయం మండల కాంగ్రెస్ పార్టీకి దృష్టికి వచ్చినందున తండాను సందర్శించారు. వెంటనే మర్రికుంట తండాకు బీటీ రోడ్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాలకుర్తి రాజయ్య, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు కందుకూరి అంబేద్కర్, గుండెపురి ఎంపిటిసి జమ్మిలాల్, ఎస్టీ సెల్ చైర్మెన్ ప్రేమ్‌ప్రసాద్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మల్లయ్య, రాజునాయక్, గ్రామశాఖ అధ్యక్షులు భాస్కర్, శ్రీను, రాజేందర్, యువజన కాంగ్రెస్ నాయకులు బి. వంశీ, సైదా, రాకేష్, మహేష్, వంశీ తదితరులు పాల్గొన్నారు.



# శాలిగౌరారం నీటిమట్టం 8.7 అడుగులు

*శాలిగౌరారం 22 ప్రభాతవార్త*

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో చెరువులు, కుంటలు జలకళ సంతరించుకున్నాయి. శాలిగౌరారం ప్రాజెక్టులోకి భారీగా వరద నీరు వచ్చి చేరుతుంది. ఎగువ ప్రాంతంలో కురుస్తున్న వర్షాలకు మూసీ నది ప్రవహించడంతో రామన్నపేట మండలం పల్లివాడ వద్ద నిర్మించిన హెడ్ వర్క్ నుంచి 30 కిలోమీటర్ల దూరంలో ఉన్న శాలిగౌరారం ప్రాజెక్టులోకి వరద నీరు వస్తుంది. నీటి ప్రవాహ మార్గంలోని ఎన్.జి.కొత్తపల్లి గ్రామంలోని కందికుంట, గారెకుంట చెరువులు నిండి దిగువ ప్రాంతంలోని శాలిగౌరారం ప్రాజెక్టులోకి వరద వచ్చి చేరుతున్నది. ప్రాజెక్టులోని ప్రస్తుతం నీటి మట్టం 8.7 అడుగుల మేర నీరు చేరడంతో ఆయకట్టు రైతులు వ్యవసాయ పనులను ముమ్మరం చేసుకుంటున్నారు.






# రైతు వేదికల్లో రాజకీయ సమావేశాలా

*నేరేడుచర్లటౌన్ జూలై 22 ప్రభాతవార్త*



ప్రభుత్వం రైతుల కోసం, రైతు సమస్యలు పరిష్కరించడం కోసం నిర్మించిన రైతు వేదికలలో రాజకీయ పార్టీల సమావేశాలా అని పట్టణ బిజెపి అధ్యక్షుడు సంకలమద్ది సత్యనారాయణరెడ్డి శనివారం ప్రశ్నించారు. అసలే వర్షం కురవక, కాలువ రాక, బావుల్లో, బోర్లలో నీళ్లులేక సతమతమవుతున్న రైతులను గాలికి వదిలేసి రైతు వేదికలలో పార్టీ కార్యక్రమాలు నిర్వహించడం ఏమిటని విమర్శించారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ రైతులకు మాటలు చెప్పడం తప్ప రైతు రుణమాఫీ చేశారా.. రైతులకు ఉచితంగా యూరియా అందించారా.. రైతుల ధరణి సమస్యలు తీర్చారా..? రైతులకు విత్తన సబ్సిడి ఇస్తున్నారా అని అన్నారు.

# నిరుపేదలకు రూ.1 లక్ష 10వేల ఆర్థిక సహాయం అందించిన వార్డు సభ్యులు ఉమ

*మేళ్ళచెరువు జూలై 22 ప్రభాతవార్త*



స్థానిక గ్రామపంచాయితీ కార్యాలయంలో శనివారం 10వ వార్డు పాలకవర్గ సభ్యులు సాముల ఉమ 11 మంది నిరుపేద కుటుంబాలకు ప్రతి కుటుంబానికి రూ.10వేల చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. ఈశ్వరమ్మ, జాని,లక్ష్మి, బాలస్వామి, మీరాబి, రామకృష్ణ, నాగమ్మ, గురవమ్మ, జానమ్మ, నాగలక్ష్మి, కన్నెమ్మల అనారోగ్యములకు, కుటుంబ అవసరాలకు ఉపయోగించుకునేందుకు 11 పేద కుటుంబాలకు ఉచితంగా ఆర్థిక సహాయం అందజేసిన ఉమ కుటుంబ సభ్యులను గ్రామ ప్రజలంతా అభినందించారు. ఈ కార్య క్రమంలో సర్పంచ్ పందిళ్లపల్లి శంకరరెడ్డి, ముడెం శ్రీనివాసరెడ్డి, ఇరిగెల పోలిరెడ్డి, మొర్రిమేకల బసవయ్యతోపాటు ప్రజా ప్రతినిధులు, గ్రామపెద్దలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కార్మిక కుటుంబాలకు న్యాయం చేయాలి

*మేళ్ళచెరువు జూలై 22 ప్రభాతవార్త*



మండలకేంద్రమైన మేళ్లచెరువులో శనివారం జరిగిన సిఐటియు మండల స్థాయి సమావేశంలో జిల్లా బాధ్యుడు వ ట్టెపు సైదులు మాట్లాడుతూ కేం ద్ర, రా ష్ట్ర ప్రభుత్వాలు, పరిశ్రమ యజమానులు కార్మిక కుటుంబాలకు న్యాయం చేయాలని కోరారు. గ్రామపంచాయితీ సిబ్బంది, పారిశుధ్య కార్మికుల న్యాయమైన కోర్కెలను రాష్ట్ర ముఖ్యమంత్రివెంటనే ఆమోదించి గ్రామ పంచాయితీ ఉద్యోగులకు న్యాయం చేయాలని కోరారు. కార్మికుల సమస్యల గురించిసుదీర్ఘంగా చర్చించారు. ఈ సమావేశంలో మండలంలోని అన్ని గ్రామాల కార్మిక సంఘాల నాయకులు, సిఐటియు నాయకులు పెద్ద సఖ్యలో కార్మకులు పాల్గొన్నారు.

# ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం

<u>మఠంపల్లి జూలై 22 ప్రభాతవార్త</u>

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్రోక్తంగా నిర్వహి ంచారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు,



పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మీనర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మట్టపల్లి లక్ష్మీనర్సింహుని దర్శించుకున్న జాయింట్ కలెక్టర్..

<u>మఠంపల్లి జూలై 22 ప్రభాతవార్త</u>

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట ్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని జాయింట్ కలెక్టర్ వెంకటరెడ్డి శనివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ పాలకవర ్గంవారు ఆలయ మర్యాదలతో ఘనంగా సా ్వగతం పలికారు. అనం తరం స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమా ర్, మట్టపల్లిరావు శేషవస్త్రాలతో జాయింట్ కలెక్టర్‌ను ఘనంగా సత్కరించారు. అర్చకులు ఆశీర్వచనాలు అందజేసి స్వామివారి చిత్రపటాన్ని బహుకరించారు. అనంతరం జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ గతంలో మఠంపల్లి తహ సిల్దార్‌గా పని చేయడం జరిగిందని, అప్పుడు స్వామివారిని ఎనో ్నసార్లు



దర్శించుకోవడం జరిగిందని, జాయింట్ కలెక్టర్‌గా స్వామివారిని దర్శించుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఆయన వెంట తహసిల్దార్ సాయగౌడ్ తదితరులున్నారు.

# కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం

<u>హుజూర్‌నగర్‌టౌన్ జూలై 22 ప్రభాతవార్త</u>

గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత ్వం విఫలమైందని సిపిఎం పార్టీ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. హుజూర్‌నగర్ పట్టణంలోని ఎంపిడివో కార్యాలయం ముందుగ్రామపంచాయితి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని చేస్తున్న దీక్షలు శనివారం 17వరోజుకు చేరాయి. ఈ దీక్షలలో జిపి కార్మికులతో కలిసి నిరసనలో పాల్గొని మాట్లాడుతూ గ్రామపంచాయితీ కార్మికులను దేవుళ్లుగా కొనియాడిన ప్రభుత్వం ప్రస్తుతం గ్రామ పంచాయితీ కార్మికులపై పనిభారం పెంచుతూ కనీస వేతనం అమలు చేయడం లేదన్నారు. తక్షణమే పట్టణ ప్రజలకు అనుగుణంగా కార్మికులను నియమించాలని, పెండింగ్ బిల్లులకు తక్షణమే నిధులు కేటాయించి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, కారి ్మకులకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నేడు జిపి కార్మికుల సమస్యల పరిష్కారానికై కలెక్టర్ కార్యాలయం ముట్టడిని విజయవంత ం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార ్య క్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నాగారపు పాండు, జిల్లా కమిటి సభ్యులు పల్లె వెంకటరెడ్డి, మండల కార్యదర్శులు పోషనబోయిన హుస్సేన్,



సైదులు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను, నాయకులు రేపాకుల మురళి, చిన్న వీరమల్లు, గ్రామ పంచాయితీ కార్మికులు ఆస్సాన్‌మియా, వెంకటరెడ్డి, వీరస్వామి, మరియమ్మ, కొప్పుల, లాజర్, కనకయ్య, మట్టయ్య, మేరమ ్మ, రవి, సునీల్, సత్యనారాయణ, పుల్లయ ్య, నాగరాజు, సైదులు, రంగారెడ్డి, పున్నయ్య, శ్రీను, నాగమణి, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, నవీన్, సైదులు, కాటయ ్య, రవి, రామారావు, శ్రీనివాసరెడ్డి, శాంతయ్య, నాగేశ్వరరావు, భూపాల్, రత్నం, రాములు, ఇందిరమ్మ, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలి : హైకోర్టు న్యాయమూర్తి రాధారాణి

<u>తుంగతుర్తి 22 ప్రభాతవార్త</u>

కేసుల సత్వర పరిష్కారానికి న్యాయవాదులు కృషి చేయాలని హైకోర్టు న్యాయమూర్తి రాధారాణి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని జూనియర్ సివిల్ కోర్టును సందర్శించారు. ఈ మేరకు పోలీసులు గౌరవ వందనం సమర్పించారు. అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ న్యాయ సేవలు ప్రజలకు చేరువయ్యే విధంగా కోర్టులు పనిచేస్తున్నాయని జడ్జి, న్యాయవాదులు సమర్వయంతో పనిచేస్తూ కోర్టులో పెండింగ్‌లో ఉన్న కేసులను పరిష్కరించాలన్నారు. ప్రజలకు న్యాయ సేవలు అందించేలా చర్యలు చేపట్టాలన్నారు. సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కోర్టు భవనం కోసం కేటాయించిన స్థలాన్ని పరిశీలించి సంతోషం వ్యక్తం చేశారు. త్వరలో నూతన భవన నిర్మాణానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా జడ్జి రాజగోపాల్, తుంగతుర్తి జడ్జి రాచర్ల శాలిని, కోర్టు సూపరిండెంట్ ఉమా, సీనియర్ అసిస్టెంట్ పద్మ,



అంజయ్య, త్రిశూల్, సర్కిల్ సిఐలు, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది, న్యాయవాదులు కుమారస్వామి, సత్యనారాయణ, జ్ఞానసుందర్, చంద్రమౌలి, పూల్సింగ్, రాజారాం, ప్రతాప్, సతీష్, హరిచరణ్, నాగరాజు, అనిల్, వంశీ, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## మోకాళ్లపై గ్రామపంచాయతీ కార్మికుల నిరసన

<u>జాజిరెడ్డిగూడెం 22 ప్రభాతవార్త</u>

గ్రామపంచాయతీ కార్మికులు తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ చేస్తున్న నిరసన 17వ రోజుకు చేరింది. శనివారం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయం ముందు మోకాళ్లపై కూర్చొని నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికుల సంఘం మండల అధ్యక్షుడు జీడి కృష్ణ, ఉపాధ్యక్షులు శ్రీశైలం, నాగులునాయక్,



శంకర్, యాకుబ్, ప్రవీణ్, భాషామియా, యుగేందర్ పాల్గొన్నారు.

# హుజూర్ నగర్ వార్త

## మతి స్థిమితం లేని మహిళ అప్పగింత

<u>నేరేడుచర్లటౌన్ జూలై 22 ప్రభాతవార్త</u>



నేరేడుచర్ల పట్టణంలో సుమారు గత నాలుగైదు రోజులుగా మతిస్థిమితం లేకుండా తిరుగుతున్న ఒక మహిళను స్థానిక ఆర్ఎస్ఎస్ సేవాభారతి సహకారంతో సూర్యాపేటలోని అన్నపూర్ణ ఛారిటబుల్ ట్రస్ట్‌కు శనివారం అప ్పగించారు. మతిస్థిమితం లేని మహిళ పట్టణంలోని వీధుల్లో తిరుగుతుండగా గుర్తించి నల ్లగొండ ఆర్ఎస్ఎస్ సేవాభారతికి చెందిన శ్రీకాంత్‌కు తెలియజేయగా శ్రీకాంత్ సేవాభారతి అంబులెన్స్‌లో తరలించారు. నేరేడుచర్ల ఆర్ఎస్ఎస్‌సేవాభారతి ముందుగానే పట్టణ పోలీస్‌స్టేషన్‌లో తెలియజేసి పోలీస్‌వారి అనుమతితో పట్టణ ప్రజల సమక్షంలో ఆమెకు నెమ ్మదిగా వివరించి ఆమె సహకారంతో అన్నపూర్ణ ఛారిటబుల్ ట్రస్ట్‌కు పంపించారు. గత నాలుగు రోజులుగా ఆమెను కాపాడుతున్న వారికి, ఆహారం మంచినీరు అందించిన వారికి ఈరోజు కార్యక్రమంలో పాల్గొన్న వారికి ఆర్ఎస్ఎస్ సేవాభారతి కృతజ్ఞతలు తెలిపారు.

## పేద రజకుడికి లయన్స్‌క్లబ్ చేయూత

<u>నేరేడుచర్లటౌన్ జూలై 22 ప్రభాతవార్త</u>



నేరేడుచర్ల పట్టణానికి చెందిన పేద రజకుడు బెల్లంకొండ రాములు అనారోగ్యానికి గురై షుగర్ వ్యాధితో కాలు రెండు వేళ్లను ఆపరేషన్ చేసి తొలగించగా ఆయన ఆర్థిక పరిస్థితి అనారోగ్యంతో కుటుంబం దీనస్థితిలోఉన్న పరిస్థితిని గమనించి నేరేడుచర్ల లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో శనివారం రూ.8వేల నగదును, సుమారు రూ.5వేల బియ్య ం,నిత్యవసర వస్తువులు, కూరగాయలు అందజేశారు. ఈ కార ్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షులు చల్లా ప్రభాకర్‌రెడ్డి, కార్యదర్శి జిలకర రామస్వామి, కోశాధికారి లింగనబోయిన రామకృష్ణ, డిసి బట్టు మధు, ఎడవెల్లి సత్యనారాయణరెడ్డి, పోరెడ్డి శ్రీరాంరెడ్డి, సుంకరి క్రాంతికుమార్, లయన్ ్సక్లబ్ సభ్యులు కర్రి సూరిబాబు, గుండా సత్యనారాయణ, లక్ష్మారెడ్డి, రంగారెడ్డిలు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

<u>జాజిరెడ్డిగూడెం 22 ప్రభాతవార్త</u>



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ సాంస్కృతిక సారధి సూర్యాపేట జిల్లా టీం లీడర్ మేడిపల్లి వేణు కోరారు. శనివారం మండల పరిధిలోని చాకలిగూడెం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలు, హరితహారం, సీజన్ వ్యాధులపై ప్రజలు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వేణు మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. సాంస్కృతిక సారధి ఆధ్వర్యంలో ప్రజలకు ఆటపాటలతో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాకారులు వెన్నెల నాగరాజు, గడ్డం ఉదయ్, పాలకుర్తి శ్రీకాంత్, పాక ఉపేందర్, పల్లెల రాము, లక్ష్మణ్, మంజుల, నాగలక్ష్మి, శిరీష, ప్రియాంక, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**.....బండ శ్రీశైలం**

*చండూరు,22జులై,ప్రభాతవార్త:*

గ్రామ పంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, కనీస వేతనం 19వేలు ఇవ్వాలని రైతు సంఘం రాష్ట్ర కమిటి సభ్యులు బండ శ్రీశైలం అన్నారు. శనివారం చండూరు మండల కేంద్రంలో నిరవధిక సమ్మె 17వ రోజుకు చేరుకున్న సందర్భంగా ఆయన వారికి సంఘీభావం తెలిపి మాటా్లడుతూ తెలంగాణ గ్రామ పంచాయితీ ఉద్యోగ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని, పిఆర్‌సి జివో 60 ప్రకారం కనీస వేతనం అమలు చేయాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని,కారోబార్,బిల్ కలెక్టర్‌లకు ప్రత్యేక హోదా కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఎన్నో ఏళ్లుగా గ్రామ పంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్,డిపిఓ పంచాయితీ కార్యదర్శులు, సర్పంచ్‌లకు వినతి పత్రాలు ఇచ్చినా స్పందించలేదని,ఈ నెల6నుండి సమ్మెలోకి వెళ్లినట్లు తెలిపారు.కార్మికుల సమస్యలు పరిష్కరించకుండా అధికారులు బెదిరించి సమ్మె విచ్ఛిన్నం చేయాలని చూస్తే మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.పోటీ కార్మికులను నియమిస్తే అడ్డుకోవాలని బండ శ్రీశైలం పిలుపు నిచ్చారు.కార్మికులపట్ల చిత్తశుద్ధి ఉంటే



జేఏసి రాష్ట్ర కమిటితో చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనుంజయగౌడ్, సిఐటియు మండల కన్వీనర్ మొగుదాల వెంకటేశం,గ్రామ పంచాయితీ వర్కర్స్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల సైదులు,ఐఎన్‌టియుసి నాయకులు రఫీ, గ్రామ పంచాయితీ వర్కర్స్ యూనియన్ నాయకులు నాంపల్లి శంకర్, నారపాక యాదయ్య, లక్ష్మణ్,కృష్ణయ్య, వెంకటాచారి, తదితరులు పాల్గొన్నారు.

## మార్పుకోసం మహా ఉద్యమం గోడ పత్రిక ఆవిష్కరణ

*చింతపల్లి,22జులై,ప్రభాతవార్త:*



మార్పుకోసం మహా ఉద్యమం కార్యక్రమానికి విద్యార్థులంతా కదిలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఏబివిపి సుడెన్ ఫర్ సేవ జిల్లా కన్వీనర్ అఖిల్ గౌడ్ హాజరై ఆగష్టు 1వ తారీఖున సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగే మార్పుకోసం మహా ఉద్యమం భారీ బహిరంగ సభ గోడ పత్రికను ఆవిష్కరించి మాట్లాడుతూ గత 9ఏళ్లుగా కెసిఆర్ ప్రభుత్వం విద్యారంగ సమస్యలను నిర్లక్ష్యం చేస్తూ 5300 కోట్ల స్కాలర్‌సిప్,ఫీజ్ రియంబర్స్‌మెంట్ పెండింగ్‌లో ఉన్నాయన్నారు.నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వకుండా పేపర్ లీకేజిలు చేసి నిరుద్యోగుల జీవితాలను ఆగం చేస్తున్నారని మండి పడ్డారు. రైతులకు ఇప్పటివరకు రుణ మాఫి చేయకుండా రైతుల జీవితాలను రోడ్డుపాటు చేసిన ఘనత కెసిఆర్ ప్రభుత్వానికే దక్కుతుందని ఎద్దేవా చేశారు. విద్యా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి బుద్ధి చెప్పేలా మార్పుకోసం మహా ఉద్యమం కార్యక్రమానికి విద్యార్థులంతా అధిక సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కె.శివ,అధితియ, ఏ.శివ, చరణ్, రామ కృష్ణ, అనిల్ , వికర్తమ్, మహేష్, హరిబాబు, వి.శివ, పాల్గొన్నారు.

## సామాజిక మాధ్యమ సమన్వయకర్తగా అనుముల జై కృష్ణ

*త్రిపురారం,22జులై,ప్రభాతవార్త:*



నల్లగొండ జిల్లా యువజన కాంగ్రెస్ సామాజిక మాధ్యమ సమన్వయకర్తగా మండల కేంద్రానికి చెందిన అనుముల జై కృష్ణ నియమితులయ్యారు.ఈ మేరకు యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేనరెడ్డి ,సామాజిక మాధ్యమ రాష్ట్ర సమన్వయకర్త నిహార్ నరాల చేతుల మీదుగా నియామక పత్రం అందజేశారు.ఈ సందర్భంగా జై కృష్ణ మాట్లాడుతూ కాంగ్రెస్ ,యువజన కాంగ్రెస్ కార్యక్రమాలను సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం చేసి పార్టీని ప్రజలకు చేరువ చేయడంలో చేసిన కృషికి గుర్తింపుగా తనకు ఇచ్చిన ఈ పదవికి న్యాయం చేస్తానని అన్నారు. రాబోయే ఎన్నికలలో కేంద్రం, రాష్ట్రంలో పార్టీని అధికారంలోకి తీసుకువచ్చేందుకు సామాజిక మాధ్యమాలను వినియోగిస్తానన్నారు.తన నియామకానికి సహకరించిన రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు కుందూరు జైవీర్‌రెడ్డితో పాటు వివిద స్థాయిల్లోని నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.ఆయన నియామకం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## నూతన సిఐకి శుభాకాంక్షలు

*కొండమల్లేపల్లి, జులై 22 ప్రభాతవార్త*



కొండమల్లేపల్లి నూతన సిఐగా బాధ్యతలు చేపట్టిన రాఘవేందర్‌రెడ్డికి కొండమల్లేపల్లి పాలక వర్గం సర్పంచ్ కుంభం శ్రీనివాస్‌గౌడ్, ఉపసర్పంచ్ గంధం సురేష్, వార్డు సభ్యులు, కో-ఆప్షన్ సభ/్యలు బోడ యాదగిరి, కొడిదల వెంకటయ్య, తోటపల్లి శ్రీనివాస్, పెద్దిశెట్టి సత్యనారాయణ, వస్కుల శ్రీనివాస్, వరికుప్పల పాండు, దాచేపల్లి నరేందర్, తోటపల్లి వెంకటేశ్ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

## మణిపూర్ ఘటనకు ప్రధాని, హోంమంత్రి బాధ్యత వహించాలి

*కొండమల్లేపల్లి, జులై 22 ప్రభాతవార్త*



మణిపూర్‌లో ముగ్గురు కుకీ గిరిజన మహిళలపై సామూహికంగా అత్యాచారం జరిపి వారి నగ్నంగా ఊరేగించి హత్య చేసిన కిరాతక, అనాగరిక చర్యకు బిజెపి, దేశ ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్‌షాలే పూర్తి బాధ్యత వహించాలని ఎఐఎస్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు రమావత్ సేవానాయక్ డిమాండ్ చేశారు. మణిపూర్‌లో శాంతి నెలకొల్పాలని కోకి గిరిజన వర్గానికి భద్రత కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## చెవిలో పువ్వులు పెట్టుకుని నిరసన తెలుపుతున్న కార్మికులు

*పెద్దవూర, జులై 22 ప్రభాతవార్త:*



తెలంగాణలో కంటే పక్క రాష్ట్రాల్లో గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు తక్కువగా ఉన్నాయని మంత్రులు చెవిలో పూలు పెడుతున్నారని పెద్దవూర మండల గ్రామపంచాయతీ కార్మికులు అన్నారు. మంత్రుల వ్యాఖ్యలకు నిరసనగా 17వ రోజు సమ్మెలో కార్మికులు చెవిలో పువ్వులు పెట్టుకుని నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షులు మంగారెడ్డి, ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, కృష్ణ, శ్రీను, లాలు, చెన్నారెడ్డి, వెంకటయ్య, యాదమ్మ, సైదమ్మ, మదు, సైదయ్య, సత్యం కార్మికులు తదితరులు పాల్గొన్నారు.




## తహసీల్దార్ కార్యాలయంలో నమూనా ఈవిఎం ఏర్పాటు

*చండూరు,22జులై,ప్రభాతవార్త:*



మునుగోడు ఎన్నికల నియోజకవర్గ కేంద్రమైన చండూరు తహసీల్దార్ కార్యాలయంలో అధికారులు నమూనా ఈవిఎం ఏర్పాటు చేశారు.ఎలా ఓటు వేయాలి, ఓటు వేసిన తరువాత ఎలా ఓటు చూడాలి వంటివి అధికారులు వివరిస్తున్నారు. ఎవరైనా సరే కార్యాలయానికి వెళ్లి నమూనా ఓటు వేయవచ్చు, అదేవిదంగా సందేహాలను నివృత్తి చేసుకోవచ్చు.డిటి వరప్రసాద్, అధికారులు పుల్లయ్య, భరద్వాజ్‌లు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్నారు. నిత్యం పోలీస్ స్టేషన్‌నుంచి బదోబస్తు నడుమ పోలీస్ స్టేషన్‌కు తరలిస్తున్నారు.ఇదే కాకుండా మరొక ఈవిఎం యంత్రం ద్వారా గ్రామాలలో కూడా మొబైల్ నమూనా ఈవిఎం కేంద్రాన్ని కూడా నిర్వహిస్తున్నారు. వాహనం ద్వారా గ్రామాలకు వెళ్లి ప్రజలకు ప్రత్యక్షంగా ఓటు వేసే ప్రక్రియను మొత్తం కూడా వివరిస్తున్నారు. ప్రస్తుతం చౌటుప్పల్ మండలంలో మొబైల్ వాహనం తిరుగుతోంది.

## ఆలయ పున: నిర్మాణానికి ఆర్థిక సాయం

*చింతపల్లి,22జులై,ప్రభాతవార్త:*



చింతపల్లి మండలం గోడకొండ్ల గ్రామంలోని శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయంలో శనివారం ఆలయకమిటి చైర్మన్ కాషాగోని యాదయ్య ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ పున: నిర్మాణానికి ఆలయ కమిటి చైర్మన్‌కు గోడకొండ్ల ,పోలేపల్లి రాంనగర్ గ్రామాలకు చెందిన మాదారం శ్రీరాములు, సిద్దగొని కృష్ణ గౌడ్‌లు 20వేల రూపాయలతో ఫ్యాన్‌లు అందజేశారు.అదేవిదంగా సాయిరెడ్డి గూడెం గ్రామ సర్పంచ్ కేశగోని రవీందర్ గౌడ్ రూ.15 వేల రూపాయలు ఆలయ పున: నిర్మాణానికి విరాళం అందజేశారు.ఈ కార్యక్రమంలో దేవస్థాన ప్రధాన అర్చకులు వైద్యుల ప్రవీణ్‌కుమార్ శర్మ, డైరెక్టర్ ఆకుతోట నరసింహ,బిఆర్ఎస్ యువజన జిల్లా నాయకులు బాదేపల్లి నిరంజన్‌గౌడ్, శివ,బహదూర్, తదిరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ

*త్రిపురారం,22జులై,ప్రభాతవార్త:*



మండలంలోని డొంక తండా గ్రామానికి చెందిన ధనావత్ రూప్లా నాయక్ శనివారం అనారోగ్యంతో మృతి చెందాడు. మృతుడు త్రిపురారం మండల సమైక్యలో కమ్యూనిటీ కోఆర్డినేటర్‌గా పనిచేస్తున్న దేవ్‌సింగ్ తండ్రి.నిడమనూరు ఏఎంసి చైర్మన్ మర్ల చంద్రారెడ్డి మృత దేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించి ,కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఆయన వెంట మండల సమైక్య అధ్యక్షురాలు పడిశేల మంగమ్మ, ఏపిఎం అశోక్ కుమార్, సిఆర్‌పి రేణుక, నాయకులు రాయినబోయిన వెంకన్న, సేవనాయక్, నాగేశ్వర్‌రావు, మాన్యానాయక్, భాష,తదితరులు ఉన్నారు.

# గుంతలమయం... ప్రాణ సంకటం

## పూర్తిగా దెబ్బతిన్న పెద్దకాపర్తి - రామన్నపేట రోడ్డు

## వర్షాలకు రోడ్లపై గుంతల్లో నిలుస్తున్న నీళ్లు

## ప్రమాదాలకు గురవుతున్న వాహనదారులు


చిట్యాల రూరల్, జూలై 22 ప్రభాతవార్త





జాతీయ రహదారి 65 నుండి మండలంలోని పెద్దకాపర్తి గ్రామం మీదుగా రామన్నపేట మండలానికి వెళ్లే బిటి రోడ్డు గుంతలు పడి, కంకర తేలి అధ్వాన్నంగా మారింది. ఈ రోడ్డు సుమారుగా 20 సంవత్సరాల క్రితం వేసినట్లు తెలిపారు. ఇప్పటి వరకు కనీస మరమ్మత్తు పనులు చేపట్టకపోవడంతో గుంతలు పడి దారుణంగా తయారైంది. ఈ రోడ్డుపై పెద్దకాపర్తి మీదుగా రామన్నపేటకు నిత్యం వందలాది వాహనదారులు రాకపోకలు కొనసాగిస్తుంటారు. సోమవారం రాత్రి నుండి కురుస్తున్న వర్షాలకు అవి పూర్తిగా దెబ్బతిని పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. ఈ గుంతలలో నీరు నిలిచి రాకపోకలకు ఇబ్బందికరంగా మారాయి. ఏ గుంత ఎంత లోతుందో తెలియక వాహనదారులు అవస్థలు పడుతున్నారు. ఇదే రోడ్డులో పాఠశాల ఉండడంతో ఈ రోడ్డు గుండా ప్రయాణించాలంటే విద్యార్థులు సైతం జంకుతున్నారు. పాదచారులు సైతం నడవడానికి కూడా ఇబ్బంది పడుతున్నామని వాపోతున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి నిధులను మంజూరు చేసి రోడ్డుకు మరమ్మత్తులు చేపట్టి కష్టాలను తీర్చాలని ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు.

### మరమ్మత్తు పనులు చేపట్టాలి: నీలకంఠం లింగస్వామి, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు



పెద్దకాపర్తి నుండి రామన్నపేటకు వెళ్లే ప్రధాన రోడ్డు కంకర తేలి గుంతలమయంగా మారింది. గ్రామం నుండి కిలోమీటర్ దూరం ఉన్న జాతీయ రహదారి వరకు చేరు కోవాలంటే గుంతల రోడ్డుతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాము. అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి నిధులు మంజూరు చేసి మరమ్మత్తులు చేపడితే తప్ప కష్టాలు తీరవు.

# సాధారణ ఎన్నికలకు సమాయత్తంగా ఉండాలి: జిల్లా అదనపు కలెక్టర్ కుష్బు గుప్తా

నకిరేకల్, జూలై 22 ప్రభాతవార్త :



సాధారణ ఎన్నికలు నేపథ్యంలో అధికారులు సమాయత్తంగా ఉండాలని నల్లగొండ జిల్లా అదనపు కలెక్టర్, నకిరేకల్ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి కుష్బు గుప్తా అన్నారు. నకిరేకల్‌లో శనివారం నియోజకవర్గ స్థాయి నోడల్ అధికారులు, ఏఈఆర్‌వోలు, సూపర్‌వైజర్‌లతో ఎన్నికల నిర్వాహణ నేపథ్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. త్వరలో ఎన్నికల నిర్వహించనున్న నేపథ్యంలో ఎన్నికల ఏర్పాట్లకు అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. అనంతరం డెమో పోలింగ్ స్టేషన్ ఏర్పాటు చేయుటకు గ్రంధాలయం, జెడ్పిహైస్కూల్, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం, ఎంపిడివో కార్యాలయాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిసిఈవో ప్రేమ్‌కరణ్‌రెడ్డి, డిఆర్‌డిఎ పిడి కాళిందిని, తహశీల్దార్ ప్రసాద్ నాయక్, ఎంపిడివో ఆండాలు,ఎన్నికల డిటి శ్రీనివాస్, ఆర్‌ఐలు ప్రవీణ్, రామ్ ప్రసాద్ తదితరులు ఉన్నారు.

# భువనగిరిలో యువ ఓటర్లకు బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల ఉచిత గాలం, బంపర్ ఆఫర్

## -బిఆర్ఎస్, టూ వీలర్ లైసెన్స్ ఉచితం

## -కాంగ్రెస్, టూ వీలర్‌తోపాటు ఫోర్ వీలర్ లైసెన్స్ ఉచితం

## -పోటాపోటీగా డ్రైవింగ్ లైసెన్సుల కౌంటర్లు ఏర్పాటు

**భువనగిరి ప్రభాతవార్త:** జనరల్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో



యువ ఓటర్లను ఆకర్షించే పనిలో ప్రధాన పార్టీలు పడ్డాయి. నియోజకవర్గంలోని డ్రైవర్ లైసెన్సులు లేని యువతకు రూపాయి ఖర్చు లేకుండా ఉచితంగా లైసెన్సులను ఇస్తామంటూ పోటాపోటీగా చింటుమామమ్మీ పిలుస్తుంది. అధికార పార్టీ, కాంగ్రెస్ రెండు పార్టీలు నియోజకవర్గ వ్యాప్తంగా కౌంటర్లు ఏర్పాటు చేశారు. ఈ బంపర్ ఆఫర్‌ను సద్వినియోగం చేసుకోవడానికి యువతి, యువకుల నుండి ఊహించని విధంగా స్పందన వచ్చి కౌంటర్లు కిటకిటలాడాయి. డ్రైవింగ్ లైసెన్సులు లేని యువతి, యువకులు ఆధార్ కార్డు, రెండు పాస్ ఫోటోలు, పదో తరగతి సర్టిఫికెట్, ఇస్తే చాలు ఉచితంగా మీ ఇంటికి డ్రైవింగ్ లైసెన్స్ పంపిస్తామని గ్రామగ్రామన దండోరా వేయించి నియోజకవర్గ వ్యాప్తం అధికార పార్టీ 100 కౌంటర్లు ఏర్పాటు చేసింది. నియోజకవర్గంలోని బీబీనగర్, పోచంపల్లి, వలిగొండ, భువనగిరి పట్టణముతో పాటు మండలంలోని ప్రతి గ్రామంలో యువతి, యువకులను డ్రైవింగ్ లైసెన్స్‌ల కోసం దరఖాస్తు చేసుకోవాలని ప్రచారాన్ని ముమ్మరం చేసే పనిలో పడ్డారు.

# త్యాగధనుల ఉద్యమ ఫలితమే తెలంగాణ

## శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

నార్కట్‌పల్లి, జూలై 22 ప్రభాతవార్త

తెలంగాణ తొలిదశ ఉద్యకారుడైన దేవరశెట్టి మధుసూధన్ సతీమణి శారదాంబ జీవితం నేటి సమాజానికి ఆదర్శప్రాయమని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు.శనివారం నార్కట్‌పల్లి మండల కేంద్రంలోని వాసవి భవన్‌లో ఏర్పాటు చేసిన శారదాంబ దశదిన కర్మ కార్యక్రమంలో ఆయన పాల్గొని ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ కోసం అమరుడైన మధుసూధన్ కుటుంబం యొక్క త్యాగాన్ని కొనియాడారు. తెలంగాణ రాష్ట్రము ఏర్పాటు ఎంతో మంది త్యాగధనుల ఫలితమని, అలాంటి వారిని మనం ఎప్పుడూ మర్చిపోవద్దని గుర్తు చేశారు.భర్త మధుసుధన్ తెలంగాణ కోసం పోరాడితే భార్య మరొక్కరికి చూపు నివ్వడానికి నేత్రదానం చేయడం అభినందనీయమని గుర్తు చేశారు.ఇటీవలి తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా తెలంగాణ కోసం పోరాడిన వ్యక్తులను తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ సన్మానించడం అందులో భాగంగా సన్మానం పొందిన వారిలో శారదాంబకు కూడా గౌరవం దక్కడం సంతోషకర మన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ శాఖ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, స్థానిక శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య,నార్కట్‌పల్లి



ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, ఎంపిటిసి పుల్లెంల ముత్తయ్య గౌడ్, 1969 తెలంగాణ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చక్రవర్తి రామరాజు, జిల్లా అధ్యక్షులు బొమ్మిడి లక్ష్మీ నారాయణ, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్య క్షులు వనం వెంకటేశ్వర్లు, నార్కట్‌పల్లి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వనం వెంకటేశ్వర్లు, నార్కట్‌పల్లి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు పాల్వాయి భాస్కర్ రావు, టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు దోసపాటి విష్ణుమూర్తి, నాయకులు పసునూరి శ్రీనివాసులు, దాచేపల్లి రవీందర్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# దేశాన్ని, రాష్ట్రాన్ని నాశనం చేసింది కాంగ్రెస్ పార్టీ

## రైతు సంక్షేమమే కెసిఆర్ ప్రభుత్వ లక్ష్యం

కోదాడ రూరల్, జూలై 22 ప్రభాతవార్త

దేశాన్ని, రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిందే కాంగ్రెస్ పార్టీ అని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ పేర్కొన్నారు. శనివారం రైతులకు ఉచిత కరెంట్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ వైఖరిని నిరసిస్తూ మండల పరిధిలోని గుడిబండ రైతు వేదిక పరిధిలోని రైతులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతాంగాన్ని ఆగం చేసిందే కాంగ్రెస్ పార్టీ దుష్ట పాలన అని, వారి పాలనలో సాగు నీరు కాదు కదా తాగేందుకు కూడా నీళ్లు లేని దుస్థితి ఉందన్నారు. కరెంట్ కష్టాలు అన్నీ ఇన్ని కాదు అన్నారు. వారి పాలనలో అంతా రైతు ఆత్మహత్యలేనన్నారు. కాంగ్రెస్ వ్యాఖ్యలపై తీవ్రంగా విమర్శించారు. పైగా టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండించకపోవడం కాంగ్రెస్ పార్టీ వైఖరికి నిదర్శనమని మండిపడ్డారు. ఇలాంటి రైతు వ్యతిరేక కాంగ్రెస్ పార్టీని నమ్ముకుంటే నట్టేట మునిగినట్లేనన్నారు. కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ది చెప్పాలని బిఆర్ఎస్ శ్రేణులకు, రైతులకు ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చింత కవితరెడ్డి, జడ్పీటీసీ మండలపు కృష్ణకుమారి శేషు, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు అనంతు సైదయ్య, వైస్ ఎంపిపి మల్లెల రాణి బ్రహ్మయ్య, సొసైటీ చైర్మన్ రమేష్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, గ్రామశాఖ అధ్యక్షులు, మండల పార్టీ నాయకులు, సమన్వయ కమిటీ సభ్యులు, అన్ని అనుబంధ సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు, రైతు సంఘాల నాయకులు, పార్టీ నాయకులు, సొసైటీ డైరెక్టర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# కూడు గుడ్డ లేనోళ్లం ఉయ్యాలో...!

మర్రిగూడ, జూలై 22 ప్రభాతవార్త

గ్రామపంచాయితీ కార్మికుల సమ్మె 17వ రోజుకు చేరింది. శనివారం మండల పరిషత్ కార్యాలయం ఎదుట మహిళా కార్మికులు బతుకమ్మ ఆడుతూ పాటలు పాడుతూ నిరసన వ్యక్తం చేశారు. కూడు గుడ్డ లేనోళ్లం ఉయ్యాలో...! మా ముల్లే మాకిస్తే దేవుడిని మొక్కేస్తాం ఉయ్యాలో అంటూ పాటలు పాడి ఆహుతులను అలరించారు. తమ న్యాయమైన డిమాండ్లను పాటల రూపంలో పాడారు. తమ న్యాయమైన కోరికలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయితీ కార్మికులు వట్టిపల్లి హనుమంతు, ఊరిపక్క లింగయ్య, నక్క నర్సింహ, ఊరిపక్క రాములు, మైలారపు యాదమ్మ, ముత్తమ్మ, అమృత, మంజుల, సిలివేరు వెంకటయ్య, రాములమ్మ, పద్మ తదితరులు పాల్గొన్నారు.